# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | శుక్రవారం, | పేజీలు: 08
సంపుటి: 3 సంచిక: 5 | ఆగస్టు 23, 2024 | వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI





8లో

# తెలంగాణ స్పోర్ట్స్ కొత్త లోగో ఆవిష్కరణ..

## రుణమాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వం పొంతనలేని మాటలు మాట్లాడుతుంది.

- ముఖ్యమంత్రి రుణమాఫీ పూర్తయిందని మాటలు చెప్తుంటే.. మంత్రులు మనిషికో మాట చెబుతూ రైతన్నలను అయోమయానికి గురి చేస్తున్నారు.
- అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి.
- వెంటనే అందరికీ వ్యవసాయ రుణమాఫీ చేస్తామని ప్రకటన చేయాలి.
- అప్పటిదాకా ప్రభుత్వం పైన పోరాటం ఆగదు.


## జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మహిళా శక్తి కార్యక్రమం పైన డిపియంలు, అడిషనల్ పీడీతో ఛాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22: ఈ సమావేశంలో యస్ హెచ్ జి బ్యాంక్ లింకేజి ప్రోగ్రెస్ చాల తక్కువగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేసి మండలాల వారిగా సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి పురోగతి సాదించాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మిల్క్ ఎనిమాల్, బ్యాక్యర్డ్ పౌల్ట్రీ లక్ష్యం ప్రకారం గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు.మైక్రో ఎంటర్ప్రైజెస్ గ్రౌండ్ పైన రివ్యూ చేయడం జరిగినది. ప్రతీ రోజు గ్రౌండింగ్ ప్రోగ్రెస్ ఉండాలని లేదంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు. అలాగే జిల్లాలో 5 మహిళా శక్తి క్యాంటీన్ 20 రోజుల్లో ప్రారంభించాలని ఆదేశించడం జరిగినది. మీ సేవా కేంద్రాలు గుర్తింపు చేయడం జరిగినది. అలాగే గ్రౌండింగ్ కూడా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.రెగ్యులర్గా ఫీల్డ్ విజిట్ చేసి స్కీముల గ్రౌండింగ్ కు బ్యాంకులలో సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు డిఆర్డిఓ మురళీ కృష్ణ ,డి పి యం లు రవీందర్ రావు, సుధాకర్, రమేష్ బాబు, వకుల పాల్గొన్నారు.

## దిగమర్రు వద్ద రూ.100 కోట్లతో వంతెన

- వశిష్ఠ వారధి టెండర్లు 12కి వాయిదా
- పాలకొల్లు రోడ్ నుంచి 216 బైపాస్



నరసాపురం, ఆగస్టు 22 : నరసాపురం పాలకొల్లు రోడ్‌లోని దిగమర్రు వద్ద భారీ వంతెన నిర్మించనున్నారు. దిగమర్రు నుంచి ఆకివీడు వరకు చేపట్టే 165 నాలుగు వరుసల జాతీయ

## కాంగ్రెస్ పాలనలో కళ తప్పిన చేవెళ్ల

- కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు షాబాద్, చందనవెల్లి, హైతాబాద్, సీతారాంపూర్ అంటే ప్రపంచం మొత్తం తెలిసింది
- చేవెళ్లలో తయారైన రైలు డబ్బాలు వందేభారత్‌కు పోతున్నాయ్
- పార్టీ మారిన ఎమ్మెల్యే కాలె యాదయ్యను నిలదీయండి
- రైతుదీక్ష సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

8లో



రంగారెడ్డి అర్బన్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక చేవెళ్ల కళ తప్పిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు జరుగుతున్న అన్యాయాలకు నిరసనగా గురువారం చేవెళ్లలో నిర్వహించిన రైతు దీక్షకు ఆయన హాజరయ్యారు.

## తెల్ల రేషన్ కార్డుదారులకు తీపి కబురు..

ఇక నుంచి సన్నబియ్యం పంపిణీ..



8లో

## సుప్రీం కోర్టు విజ్ఞప్తితో ఏయిమ్స్ వైద్యుల సమ్మె విరమణ 11రోజుల సమ్మెకు తెర



8లో

# పాము కాటుతో వ్యక్తి మృతి



తెలంగాణ కెరటం:కంగ్టి నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 22 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి పాము కాటుకు ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన కంగ్ట మండలం జంగి (%ఖ%) గ్రామంలో చోటుచేసుకుంది. గురువారం పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన సంతోష్ (32) తనకున్న కొద్దిపాటి పొలంలో పత్తి, మొక్కజొన్న పంట వేశారు. బుధవారం రాత్రి కాపలా కోసమని వెళ్లి, ఇంటికి తిరిగి రాకపోగా, తెల్లవారి పొలానికి వెళ్లిన ఆయన మరదలు సాయవ్వ చూడగా, సంతోష్ అప్పటికి మృతి చెందాడు. భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

# ఘనంగా టీ వై జె ఎఫ్ హుజురాబాద్ అధ్యక్షులు నీల నాగరాజు జన్మదినం




జమ్మికుంట ఆగస్టు 22 (ఇంద్ర ప్రభ) జమ్మికుంటలో టీ వై జె ఎఫ్ హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు నీల నాగరాజ్ జన్మదినం సందర్భంగా యూనియన్ సభ్యులు స్నేహితులు సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నీల నాగరాజు మాట్లాడుతూ పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన అలాగే ఈరోజు నా జన్మదినం వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నేదురు సమ్మయ్య, హుజురాబాద్ కమిటీ సభ్యులు మధ్యర్ల కుమారస్వామి, అక్క పెల్లి నవీన్, మొరె ప్రశాంత్, బదుగు రవి, జనార్దన్ రెడ్డి, శేఖర్,కనవేణి సతీష్ కుమార్, అంబాల రాజేష్, స్నేహితులు జీడి తిరుపతి ఎల్కపల్లి శివ (లారెన్స్షువనిజం), ఈదునూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిని చంపిన వ్యక్తిని ఎలాగైనా చంపాలని కక్షగట్టి పాత బస్టాండ్ లో దాడి చేశాడు.

తెలంగాణ కెరటం క్రైమ్ న్యూస్ కామారెడ్డి ఆగస్టు 22. కామారెడ్డి జిల్లా గురువారం మధ్యాహ్నం సుమారు 12:30 గంటలకు కామారెడ్డి ఆర్.బి నగర్ కి చెందిన కాకర్ల వికాస్ అనే వ్యక్తి, 2021 వ సంవత్సరంలో తన తల్లి అయిన కాకర్ల బాలమణి నీ చంపిన వ్యక్తి పల్లపు నర్సింలు,చింతల్ గ్రామం, మాచారెడ్డి మండలం చంపాలనే ఉద్దేశ్యముతో,కామారెడ్డి పాత బస్ స్టాండ్ నుండి బలవంతముగా ఆటో లో ఎక్కించుకొని పోయి, ఆర్.బి నగర్ కి తీసుకువెళ్ళి, అక్కడ చేతులను కట్టివేసి, కట్టెలతో,రాళ్ళతో ఇష్టారీతిగా, విచక్షణా రహితంగా కొట్టగా, తీవ్రగాయాలు అయిన నర్సింలు ను స్థానికులు చికిత్స నిమిత్తమై, కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేయించగా,అక్కడ ట్రీట్మెంట్ జరుగుతుంది. ఈ విషయమై బాధితుడు పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు పైన కేసు నమోదు చేయడం జరిగింది.



# బదిలీపై వెళుతున్న వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మీనీ సన్మానం చేసిన

**– వ్యవసాయ అధికారులు, టీఎన్జీవోస్ ప్రతినిధులు**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22: కామారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారినిగా పనిచేసిన భాగ్యలక్ష్మి బదిలీపై కరీంనగర్ జిల్లా వ్యవసాయ అధికారినిగా వెళ్ళినందుకు వ్యవసాయ అధికారులు, టీఎన్జీవోస్ ప్రతినిధులు సన్మానం చేశారు. ఆమె కు పూలమాలలు వేసి శాలువాలు కప్పి సన్మానించారు. ఇక్కడికి నిజామాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో డి డి ఏ గా పని చేసిన తిరుమల ప్రసాద్ కామారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి గా బదిలీపై రానున్నారు. కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు నరాల వెంకటరెడ్డి, కార్యదర్శి సాయిలు, జిల్లా అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజారాం, ప్రతినిధులు నాగరాజు, సంతోష్ కుమార్, నర్సింలు, వ్యవసాయ అధికారులు, ఏఈవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టు రాజు కుటుంబానికి అండగా ఉంటాం


**– జిల్లా జర్నలిస్టు సంఘం అధ్యక్షులు కలకుంట్ల రంగాచారి**



దుబ్బాక:ఆగస్టు22,(తెలంగాణ కెరటం) ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న జర్నలిస్టు మిత్రుడు అస్క రాజుకు, వారి కుటుంబానికి అండగా ఉంటామని సిద్దిపేట జిల్లా జర్నలిస్టు సంఘం అధ్యక్షులు కలకుంట్ల రంగాచారి అన్నారు. దిశ దినపత్రిక దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ అస్క రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షుడు రంగాచారి గురువారం ఆయనను ఆసుపత్రిలో పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రభుత్వం తరుపున జర్నలిస్టు కుటుంబానికి అందాల్సిన బెనిఫిట్ లను అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు . అయన వెంట జర్నలిస్టు లు మహేష్, మూర్తి నరేష్ రెడ్డి, గట్టు ప్రసాద్, శ్రీధర్ తదితరులున్నారు

# రుణమాఫి చేయకపోయినా ర్యాలీలు తీయడం సిగ్గుచేటు

**– సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి**



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 22: ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో రైతుల రెండు లక్షల రుణమాఫి చేయాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో రాళ్ళబండి శశిధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి పూర్తి రుణమాఫి చేయకపోయినా ర్యాలీలు తీయడం సిగ్గుచేటని అన్నారు.రుణమాఫి పోవడంతో రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. కౌలు రైతుకు 15వేలు, రైతుకు పెట్టుబడి సాయం అందిస్తూ ప్రతి రైతుకు రుణ మాఫి చేయాలని లేని పక్షంలో రైతులను ఏకం చేసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు కొంగరి వెంకటమావో, ఆలేటి యాదగిరి, తాడూరి రవీందర్, రాళ్ళబండి నాగరాజు,బండకింది అరుణ్ కుమార్, దాసరి ప్రశాంత్, బాలనారాయణ,బోయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బదిలిపై వెళ్లిన ఉపాధ్యాయులు విద్యార్థులకు బహుమతులు



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 22: మండలంలోని ఆకునూరు గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సహకారంతో గుర్తింపుగా 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు గురువారం పరీక్ష ప్యాడులు, ప్లేట్లు, పెన్నులు, పెన్సిళ్లు బహుకరించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. సుమారు పది సంవత్సరాలుగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉన్న అవినాభావ సంబంధంగా పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పి ప్రేమ ఆప్యాయత అనురాగాలతో గడిచిన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ విద్యార్థులకు బహుమానంగా గుర్తింపుగా తమ జ్ఞాపకాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆశిస్తూ పంపిణీ చేస్తున్నామని బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్ పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎం. ఐలయ్య, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడిచెల్మి అయోధ్య అమ్మ ఆదర్శ పాఠశాల మెంబర్ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్, పాఠశాల చైర్మన్ తోళ్ల రాజేశ్వరి, మాజీ ఎస్ఎంసీ చైర్మన్లు కొంక శశిధర్, నాగమల్ల కృష్ణమూర్తి, రిటైర్డ్ ఉపాధ్యాయులు టివి నారాయణ, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు తాటికొండ యాదయ్య, గొంటి బుచ్చయ్య, అక్కెనపల్లి ఇంద్రసేనారెడ్డి, ఉప్పల భాస్కర్, సందీటి సులోచన, కామిడీ రత్నమాల, పాఠశాల ఉపాధ్యాయులు రాధా బాయ్, శ్యామ్ సుందర్ రెడ్డి, సమ్మయ్య, రాజయ్య, నరేష్, ప్రేమ్ కుమార్, సరోజిని, భవాని తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 22 : ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు రైతు రుణమాఫీ విషయంలో ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని, 2లక్షలకు పైగా ఉన్న వారికి కూడా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. తపస్ పల్లి రిజర్వాయర్ ద్వారా జనగామ నియోజకవర్గంలోని చెరువులు,కుంటలు నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపరాణి శ్రీధర్ రెడ్డి, తాజా మాజీ ఎంపీపీలు ఉల్లంపల్లి కరుణాకర్, బద్దీపడగ కృష్ణా రెడ్డి, తలారి కీర్తన కిషన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నరసయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ పుర్మ వెంకటరెడ్డి, కౌన్సిలర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందినా మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించినా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



తెలంగాణ కెరటం ఆగస్టు 22 దర్మపురి నియ్యోజక వర్గ ప్రథినిది జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మినేని నారాయణ రెండురోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాడ సానుబూతి తెల్పినా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అనంతరం బుగ్గారం మండల సీనియర్ బిఆర్ఎస్ పార్టి నాయకులు మూల శ్రీనువాస్ అనరోగ్యంతో బాదపడుచున్న విషయం తెలుసుకుని మూల శ్రీనువాస్ ను పరమర్శించి ఆరోగ్యం గురించి అడిగితెలుసుకున్నారు ఈ పరమర్శలో డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి అయ్యోరి రాజేష్ తదితరులు ఉన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో జరిమానా

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి సిద్దిపేట వన్ టౌన్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 08, మందికి ? 10,500/- వేల రూపాయల జరిమానా సిద్దిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు సిబ్బందితో కలిసి గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో ముస్తాబాద్ చౌరస్తా ఎన్సాన్ పల్లి చౌరస్తాలలో వాహనాలు తనిఖీ చేయగా, 08, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 08 మందికి ? 10,500/-వేల రూపాయల జరిమాన విధించారు ఈ సందర్భంగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని మరియు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని ఇన్స్పెక్టర్ తెలిపారు



# బీజేపీ కి వ్యతిరేఖంగా మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి నిరసన



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 22: అంబాని, అదాని వారికి వత్తాసు పలుకుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అప్రతిష్ట పాలు చేస్తుందంటూ డీసీసీ జనగామ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లోని గన్ పార్క్ వద్ద ఈడి కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ దేశ ఖజానను కార్పొరేట్ వారి చేతిలో పెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్, నాయకులు సనాది భాస్కర్, లింగంపల్లి శ్రీనివాస్, జంగని రవి,పంజాల మల్లేశం, స్వాములపల్లి రమేష్, లింగంపల్లి కనకరాజు, ఆంజనేయులు,ఎల్లయ్య, రాజు, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విధ్యుత్ షాకుతో మహిళ మృతి



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 22: ప్రమాదవశత్తు విద్యుత్ షాకుతో భైర అయిలవ్వ (48)అనే మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని ముస్త్యాల గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన అయిలవ్వకు భర్త, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గురువారం ఇంటి ముందు బట్టలు ఆరావేయగా వర్షం రావడంతో బట్టలు తీసే క్రమంలో ఐలవ్వ ముగ్గురు పిల్లలకు షాక్ తగలడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందగా ముగ్గురికి గాయ్యాలయ్యాయి. వారికి చేర్యాల ఆసుపత్రిలో చికిత్స నిర్వహిస్తున్నారు. వారి పరిస్థితి నిలకడగా ఉండగా ఆమె మృతితో గ్రామంలో విషాద చాయలు నెలకొన్నాయి.

# రైతులకు షరతులు లేకుండా సకాలంలో రుణమాఫీ చేయాలి



తెలంగాణ కెరటం వలిగొండ ప్రతినిధి ఆగస్టు: 22 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో స్థానిక చౌరస్తాలో గురువారం బిఆర్ఎస్ మండల కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి షరతులు లేకుండా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ.. రైతన్నకు అండగా నిరసన కార్యక్రమం చేపట్టారు. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రుణాలు తీసుకున్న ప్రతి ఒక్క రైతుకు తప్పకుండా రెండు లక్షలు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పడమటి మమతా, మాజీ సర్పంచులు పసల అన్నమేరి, మద్దెల మంజుల, మాజీ ఎంపీటీసీలు, వివిధ గ్రామశాఖ అధ్యక్షులు, మండల నాయకులు, గ్రామ నాయకులు మరియు రైతులు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు

# పేదింటి నవ వధువుకు ఆర్థిక సహాయం



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగస్టు 22, సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామానికి చెందిన కమ్మరి బుజ్జమ్మ,కీ.శే. విష్ణు చారి కూతురు సుప్రియ వివాహానికి తమ వంతు సహకారంగా మాజీ ఎంపీపీ తాండ పాండు గౌడ్ 3000,మాజీ జడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం 5000,మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి 3000, తాజా మాజీ ఉపసర్పంచ్ గుర్రాల స్వామి 500,తోట బాలకృష్ణ 500,ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజి సర్పంచ్ ఏర్రబాగు అశోక్,బబ్బురి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనంతోనే ప్రకృతి ప్రతి ఒక్కరూ ఒక చెట్టు నాటాలి

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రజలు ఆగస్టు 22: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామం లోకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగా ప్రతి ఒక్కరు ఒక్క చెట్టు నాటి ప్రకృతిని పెంచాలని అలాగే రాబోయే రోజుల్లో పచ్చదనం తోని పకృతి అందంగా ఉండేలా మనమే చూసుకోవాలని అందుకోసమే ప్రతి ఒక్కరు తమ వంతు ఒక చెట్టును నాటాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కుంటా శ్రీను, మోర్తాడ్ మండల ఇంచార్జ్ మరోడీ సురేష్, బాల్కొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బద్దం రాజశేఖర్,బీసీ సెల్ అధ్యక్షుడు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ డిఏ లు వెంటనే విడుదల చేయాలి



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. ఉపాధ్యాయ, ఉద్యోగులకు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేర్ కృష్ణారెడ్డి,నరసింహ డిమాండ్ చేశారు. మక్తల్ మండలం యందు అధ్యక్షులు రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ నమోదులో భాగంగా వారు ఉపాధ్యాయులను కలిసి మాట్లాడుతూ ఉమ్మడి సర్వీస్ రూల్స్ కు ఎన్నో సంవత్సరాలుగా అనేక చిక్కులతో ఉన్నప్పుడు అప్పటి ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ద్వారా పరిష్కారం కోసం తపస్ చేసిన కృషి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి తగు ఆదేశాలు జారీ చేసింది.కానీ అప్పటి ప్రభుత్వం తగిన చొరవ తీసుకోనందున ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలుకు నోచుకోలేదని వాపోయారు.ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం తగు చొరవ తీసుకొని అమలు చేసి జెల్, యంఈఓ , డియల్ పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ సభ్యత్వంలో భాగంగా మక్తల్, జక్లేర్, గుడిగండ్ల, మంతన్ గోడ్, కాట్రేవ్ పల్లి బడులను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనిల్ గౌడ్, నాగేశ్వరయ్య, చంద్రకళ, గురుపాదయ్య, తపస్ నాయకులు నాగార్జున, ప్రహ్లాద్, నర్సిరెడ్డి,రామాంజనేయులు, అనాజనేయులు,రాజగోపాల్, ప్రసన్న,రేణుకా,శ్రీదేవి, సుహాసిని,నరేష్, రాము, రాజేష్,మమత, తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ ధర్నా



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పాలనలో గెలిచి 9 నెలలు కావస్తున్న రైతులకు ఇంకా పూర్తికాని రుణమాఫీ గత ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే డిసెంబర్ 9న రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది అనే మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. ముందుగా వారి స్థానిక నివాసం నుండి కార్యకర్తలతో ర్యాలీ తో వెళ్లి అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు.గెలిచిన తర్వాత మూడు దాపాలు గా రుణమాఫీ చేసినప్పటికీ ఇంకా రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులు చాలామంది ఉన్నారు .మిగతా రైతులందరికీ ఏకకాలంలో రుణమాఫీ చేస్తానని ఇంకా సరిగా చేయకుండా కాలయాపన చేస్తున్నవంటి కాంగ్రెస్ గవర్నమెంట్ రైతులను మోసం చేసిందని అందుకు నిరసనగా బీ.ఆర్.ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిం ఇస్తున్నాము అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించలేని ఈ పాలక ప్రభుత్వంపై తిరుగుబాటు రైతులతోనే ప్రారంభమవుతుందని అందుకు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉండాలని ఏ ప్రభుత్వమైనా రైతులతో పెట్టుకుంటే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.ఈ కార్యక్ర రైతులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# అలసత్వం ప్రదర్శించకుండ పంట రుణాల రెన్యువల్ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ బ్యాంకర్లు మరియు వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు.




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22: గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ బ్యాంకర్లు వ్యవసాయ, హార్టికల్చర్, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ అధికారులలో సమావేశం నిర్వహించి సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించి తగు ఆదేశాలు జారి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రుణమాఫీ పొందిన ప్రతి రైతుకు పంట రుణాలను రీషెడ్యూల్ చేయాలని, ఇప్పటివరకు ఎస్బిఐ తో పాటు ఇతర బ్యాంకులలో పంట రుణాల రిషెడ్యూల్ చాలా తక్కువగా ఉందని వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయంతో పంట రుణాల రీషెడ్యూల్ చేయాలని, మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు మరియు మహిళ శక్తి రుణాల మంజూరులో చాలా బ్యాంకులు వెనుకబడి ఉన్నాయని మహిళ రుణాల మంజూరుకు సహకరించాలని బ్యాంకర్లను ఆదేశించారు. గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు బ్యాంకర్లతో సమన్వయం చేసుకుంటూ త్వరగా రుణాలను మంజూరు చేయించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ త్వరగా రైతులకు పంట రుణాలు మంజూరు అయ్యేలా బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఇప్పటివరకు రుణమాఫీ కానీ జిల్లాలో 7087 మంది రైతులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని రుణమాఫీ కాని లక్షల లోపు, లక్షన్నర లోపు, రెండు లక్షల లోపు మరియు రెండు లక్షల పైన రైతుల వివరాలను గ్రామాలు, బ్యాంకులవారీగా రికార్డ్ చేసి ఆన్లైన్లో పెట్టాలని అన్నారు. వ్యవసాయ శాఖ ఏడిఏలు, మండల వ్యవసాయ అధికారులు క్రమం తప్పకుండా పర్యటించి ఎరువుల ప్రస్తుత నిజమైన నిలువలు, ఆన్లైన్ నిలువలను పరిశీలించి తేడా రాకుండా చూసుకోవాలని, క్షేత్రస్థాయి పర్యటనలలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరణించిన రైతు కుటుంబాలు త్వరగా భీమా డబ్బులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం 2000 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటల పెంపకానికి లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటివరకు 457 ఎకరాల్లో సాంక్షన్ చేయగా 275 ఎకరాల్లో మాత్రమే సాగు చేయడం జరిగిందని రైతులకు అధిక లాభాలను అర్జించిపెట్టే ఆయిల్ ఫామ్ సాగుపై పెద్ద మరియు ఇతర రైతులకు వివరించి లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని జిల్లా హార్టికల్చర్ అధికారి జ్యోతిని ఆదేశించారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న 69 మత్స్య సహకార సంఘాలకు త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారి ఆంజనేయస్వామి ని ఆదేశించారు. జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధి చెందేలా పశువుల సంరక్షణ, రోగ నిరోధక శక్తి పెరిగేలా రెగ్యులర్ గా చేయవలసిన వ్యాక్సిన్లను పశు వులకు వేయాలని పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి రాజేశ్వర్ ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఎల్డిఎం రవికాంత్, బ్యాంకర్లు, ఏడిఏలు, మండల వ్యవసాయ అధికారులు, హార్టికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులాల వర్గీకరణను వ్యతిరేఖించే ఎవరైనా రాజ్యాంగ వ్యతిరేకులే



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగష్టు 22, కాన్సీరామ్ సిద్ధాంతాలకు పూర్తి విరుద్ధంగా నేడు బిఎస్పి పార్టీ వ్యవహరిస్తుంది కాబట్టి ఆ పార్టీ పూర్తి అస్తిత్వాన్ని కోల్పోయి పాతాళానికి వెళ్ళిందని జాలని బలరాం అన్నారు. వారు మాట్లాడుతూ నీలాంటి వ్యక్తి మా జాతి నాయకురాలని చెప్పుకోవడానికి సిగ్గుచేటుగా ఉందని అన్నారు.కాన్సీరామ్ సిద్ధాంతాలకి తూట్లు పొడిచిన మాయావతి అని,ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంతా అని కాన్సీరామ్ అంటే,షెడ్యూల్డ్ కులాల వర్గీకరణను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టు తీర్పుకి విరుద్ధంగా ప్రవర్తిస్తూ తన స్వలాభం కోసం కాన్సీరామ్ వారసురాలిగా కన్న తండ్రి సిద్ధాంతాలని తుంగలో తొక్కుతుందని అన్నారు.

# రాష్ట్ర స్థాయి బీసీ న్యాయవాదుల సదస్సు కరపత్రం ఆవిష్కరణ



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,22 : ఈ నెల 25,వ తేదీన హైదరాబాద్ లోని జవహర్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియంలో జరుగనున్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి బీసీ న్యాయవాదుల సదస్సు కరపత్రంను రాష్ట్ర అధ్యక్షులు పొన్నం దేవరాజు గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దయ్య రాజారాం, జగిత్యాల జిల్లా అధ్యక్షులు మగ్గిడి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పసియుద్దీన్, జిల్లా జనరల్ సెక్రెటరీ కుంచాల రామకృష్ణల ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా నుండి పెద్ద ఎత్తున బీసీ న్యాయవాదులు అందరూ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర (%×ూూా%) నాయకులు డాంగే, లక్ష్మి, సుమలత, ఆంజనేయులు, నరహరి, కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు తన్నీరు శ్రీనివాసరావు, ఉ పాధ్యక్షులు తోట ఆంజనేయులు, సీనియర్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూలు ఆర్టీసీ డిపోకి మూడవ స్థానం.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 22): మహబూబ్ నగర్ రీజియన్లో నాగర్ కర్నూలు ఆర్టీసీ డిపో మూడవ స్థానంలో నిలిచినట్లు రీజినల్ మేనేజర్ శ్రీదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా రెండు రోజులపాటు ఆక్యుపెన్సీ రేషియోలో మూడో స్థానంలో నిలిచిందన్నారు.అలాగే రాష్ట్రస్థాయిలో 11వ స్థానంలో ఉందన్నారు. ఆర్ ఎం డిపోలో సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

# మోర్తాడ్ మండల నూతన ఎస్.ఐ.ను, అభినందించి శుభాకాంక్షలు తెలిపిన మండలకాంగ్రెస్ నాయకులు



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 22 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల నూతన ఎస్.ఐ.గా విక్రం భూపల్లి పదవి బాధ్యతలు చేపట్టిన నేపధ్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తీగల సంతోష్, మోర్తాడ్ మండల ఎస్టీసెల్ అధ్యక్షులు సుదీర్ నాయక్, సుంకేట్ కాంగ్రెస్ నాయకులు ఎం. సి.గంగాధర్, పలువురు కాంగ్రెస్ నాయకులు నూతన ఎస్సై, విక్రమ్ భూపల్లి కి పూలమాలలు వేసి, శాలువాలుకప్పి, సీట్లు తినిపించి, అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అచ్చంపేట బంజారా తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 22): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని గిరిజన భవనం వద్ద బంజారులు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్న తీజ్ (మొలకల పండుగ ) ఉత్సవంలో భాగంగా బుధవారం రాత్రి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బంజరుల ఆరాధ్య దైవం దండి మేరామా, సేవాలాల్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉయ్యాల ఉగారు బంజార ఆడబిడ్డలు, నాయకులతో కలిసి సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు మరియు మహిళలు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం పోలిస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 22: పోలీస్ స్టేషన్ పరిధిలో కల నేర ప్రవృత్తి కల వారిని ప్రతి రోజు తనిఖీ చేయాలి.తరచూ నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలి. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు. అంకితభావంతో విదులు నిర్వర్తించాలి.కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలి, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి.బాధితులకు న్యాయం జరుగుతుందని నమ్మకం కలిగించాలి. జిల్లా ఎస్పీఉదయ్ కుమార్ రెడ్డి. జిల్లా ఎస్పీఉదయ్ కుమార్ రెడ్డి మెదక్ రూరల్ సర్కిల్ పరిదిలోని కొల్చారం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అక్కడి పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను కొల్చారం ఎస్.ఐ మహమ్మద్ గౌస్ జిల్లా ఎస్పీ ఉ దయ్ కుమార్ రెడ్డికి వివరించారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డికి మెదక్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలసి మొక్కలు నాటి అధికారులకు పలు సూచనలు చేస్తూ పోలీస్ స్టేషన్ వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజలకు కలిగించాలని పోలీస్ స్టేషన్ అధికారులకు,సిబ్బందికి సూచించారు.అనంతరం జిల్లా ఎస్పీఉదయ్ కుమార్ రెడ్డి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు.పిదప పోలీస్ స్టేషన్ పరిసరాలు,సిసి కెమెరాలు, సిబ్బంది పని తీరును పరిశీలించడంతో పాటు పెండింగ్లో తీవ్రమైన నేరాల సి.డి ఫైల్స్, స్థిరాస్థి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై రికార్డులను తనిఖీ చేశారు.అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలో కల నేర ప్రవృత్తి కల వారిని ప్రతి రోజు తనిఖీ చేయాలని,అలాగే ఆస్తి నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలని సిబ్బంది అంకితభావంతో విదులు నిర్వర్తించాలని కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు.అలాగే ప్రజలు వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియామాలు పాటించాలని తాగి వాహనాలు నడపవద్దని అన్నారు. అలాగే బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని డయల్100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డి.ఎస్.పి.ప్రసన్న కుమార్,మెదక్ రూరల్ సిఐ.రాజశేఖర్ రెడ్డి పోలీస్ స్టేషన్ సింబ్బంది పాల్గొన్నారు.



# దళిత మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

తెలంగాణ కెరటం వలిగొండ ప్రతినిధి ఆగస్టు 22 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ తిరుమలగిరి పట్టణంలో చేపట్టిన రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని నిరసనలో పాల్గొన్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్పై దాడి చేసిన కాంగ్రెస్ నేతలను సహించేది లేదని, వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వలిగొండ మండల మాల మహానాడు నాయకులు కూచిమల్ల సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి పట్టణంలో రుణమాఫీ చేయాలని చేపట్టిన రైతు నిరసన దీక్షపై దాడి చేసిన కాంగ్రెస్ నేతలు రాళ్లతో, కోడి గుడ్లతో దాడి చేసి కారు అద్దాలు ధ్వంసం చేశారని విలేకరుల సమావేశంలో ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరునికి ఉందని గుర్తు చేశారు. మాజీ దళిత ఎమ్మెల్యే కాబట్టే ఇలాంటి దాడులకు పాల్పడ్డారని, మాజీ దళిత ఎమ్మెల్యే అంటే చులకనబావం ఎందుకని ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. ఇదేనా ప్రజా పాలన? అని ఎద్దేవా చేశారు. ఇకనైనా దళితులపై దాడులు మానుకోవాలని హెచ్చరించారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు, వ్యక్తి మృతి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 22) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలోగల నడింపల్లి గేట్ ప్రధాన రహదారి సమీపంలో కారు మరియు బైకు ఎదురెదురుగా ఢీకొని ఘటనలో అచ్చంపేట మండలం బొల్గెట్ పల్లి గ్రామనికి చెందిన వాల్యాయి బాలరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. అలాగే పలువురికి తీవ్రగాయాలయ్యాయి. విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి సి.బి.ఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అటువైపు నుంచి వస్తూ ఘటన స్థలం వద్ద ఆగి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పలువురిని దగ్గరుండి అచ్చంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటన వివరాలను తెలుసుకొని మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# విద్యార్థులు విద్యలో రాణించేలా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కృషి చేయాలి



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 22: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు డీ.ఈ.వో. ఎన్ .దుర్గాప్రసాద్ ఆకస్మత్తుగా విచ్చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల గదులను, మధ్యాహ్నం భోజనాన్ని, మినరల్ వాటర్ లను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులను పలు ప్రశ్నలపై జవాబులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి, విద్యార్థులు విద్యాలో, రాత లో రాణించేలా కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణుగోపాలరావు.ఉపాధ్యాయులు నరసింహ స్వామి, చంద్రశేఖర్, కే. రాజేందర్, జయశ్రీ, త్రివేణి, రాజేశ్వరి, గంగాధర్, పీఈటి నచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 22 వనమహోత్సవంలో భాగంగా ఒక చెట్టు అమ్మ పేరు మీద నాటుదాం అనే కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు రేకొండ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన గ్రామపంచాయతీ సెక్రటరీ గోదారి అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ప్రతి ఒక్కరికి అమ్మ అంటే ఎంతో ప్రేమని అలాగే అమ్మ పేరు పైన మనం ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించాలని అమ్మ పైన ఎంత ప్రేమ అయితే ఉంటుందో ఆ మొక్క పైన మనం అలాగే ప్రేమను చూపించాలని మొక్కలు నాటడం మూలంగా పర్యావరణాన్ని రక్షించుకున్న వారం అవుతామని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ఫీల్డ్ అసిస్టెంట్ గోపగోని తిరుపతి కారోబార్ పీరెల్ల రాజు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు షరతులు లేని రెండు లక్షల రుణమాఫీ అందించాలంటూ రాస్తారోకో



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గంలో పరిస్థితిని ఆగస్టు 22 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో గల జాతీయ రహదారిపై మోర్తాడ్ మండలంలోని అన్ని గ్రామాల బి.ఆర్. యస్. పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాస్తారోకో అనంతరం మండల, బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇప్పటి వరకు రుణమాఫీ అందరికి అందిస్తామని చెప్పిన సీ.ఎం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొద్ధి మందికే చేసి ,మిగతా వారికి మొండి చెయ్యి చూపి మోసం చేస్తున్నారని వారు ఆరోపించారు. ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ అందించకపోవడం పట్ల నిరసనగా రాస్తారోకో చేపట్టడం జరిగిందన్నారు.రెండు లక్షల రుణమాఫీచేయకుండ, దరఖాస్తుల పేరిట అధికారుల చుట్టూ తిప్పుకొని,కాలయాపన చేస్తూన్నారని బి .ఆర్ .ఎస్. నాయకులు అన్నారు. 2 లక్షల రుణమాఫీ ప్రతి ఒక్క రైతుకు షరతులు లేకుండా పూర్తిగా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. .దరఖాస్తుల పేరిట ఆలస్యం చేస్తే ఊరుకునేది లేదని, మరింత ఉద్యమ రూపంలో పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అన్ని గ్రామాల బి.ఆర్ఎస్ .పార్టీ నాయకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, రైతు నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రుణమాఫీ మోసం పై అచ్చంపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రణం.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 22): బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో అచ్చంపేట పట్టణ కేంద్రం, బల్మూర్ మండల కేంద్రం, లింగాల మండల కేంద్రం, అమ్రాబాద్ మండలం మన్ననూర్ లో, పదర మండల కేంద్రం, ఉప్పునుంతల మండల కేంద్రం, వంగూర్ మండల కేంద్రం, చారకొండ మండల కేంద్రాలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణాలు మాఫీ చేయకుండా మోసం చేస్తూ కాలయాపన చేస్తుందని, తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ యొక్క వైఫల్యాలను ధర్నా కార్యక్రమంలో ప్రజలకు వివరించారు. అనంతరం వంగూర్ మండల కేంద్రంలో నిర్వహించిన రైతు ధర్నా కార్యక్రమంలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు గువ్వల బాలరాజు పాల్గొన్నారు.

## విద్యారంగం పటిష్టతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 22 : ప్రభుత్వ విద్యా రంగంలో మౌలిక సమస్యలు పరిష్కరించి, విద్యారంగ పటిష్టతకు చర్యలు తీసుకోవాలని, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. శంతన్ డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్, ఏర్గట్ల మండలాలలో డి.టి.ఎఫ్. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా, ఆయా మండలాలలోని పలు పాఠశాలలను సందర్శించి,పర్యటించి ఉపాధ్యాయులతో డి.టి.ఎఫ్. సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది అని డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. శాంతన్ ఈ సందర్భంగా వెల్లడించారు. 317,జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు, వెంటనే స్థానిక జిల్లాలకు బదిలీ చేసి న్యాయం చేయాలన్నారు. పి.ఆర్సి. జూలై 2023 తో గడువు ముగిసినందున, వెంటనే రిపోర్టులు తెప్పించుకొని ప్రభుత్వం అమలు చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న నాలుగు డీ ఏ.లను, వేంటనే ప్రకటించాలన్నారు. బదిలీలు పొందిన ఉపాధ్యాయులను, సబ్స్టిట్యూట్ తో, సంబంధం లేకుండా విడుదల చేయాలని, గత పదోన్నతులలో జరిగిన అక్రమాలపై విచారణను త్వరితగతిన పూర్తి చేయాలని, అన్యాయానికి గురైన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎం.బాలయ్య మాట్లాడుతూ, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న బిల్లులు అన్నింటిని చెల్లింపులు జరపాలని, 398/వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్ల సర్వీసును గుర్తించి ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, సి. పి. ఎస్. ను రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్న మొదటి మూడు తరగతులను అంగన్వాడీలో విలీనం చేయాలని ప్రతిపాదనలు ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. గెజిటెడ్ హెడ్మాస్టర్ పదోన్నతులు నిర్వహించాలని, గత రెండు దశాబ్దాలుగా పర్యవేక్షణ అధికారుల పోస్టులను, నియమించకపోవడం వల్ల విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని, తక్షణమే ఎం.ఈ.ఓ. తో, పాటు డిప్యూటీ డి.వో, పోస్టులను భర్తీ చేయాలని, తద్వారా విద్యారంగ ప్రతిష్టతకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పి.దాసు,రాసరి పెంటన్న షేక్ మదర్ తదితరులు పాల్గొన్నారు.

## లింగాల మండల బి ఆర్ ఎస్ నిరసన కార్యక్రమం.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 22): తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి షరతులు లేకుండా రుణమాఫీ చేయని కారణంగా ప్రభుత్వ వైఖరికి నిరసనగా నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మాజీ శాసనసభ్యులు, నాగర్ కర్నూల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గువ్వల బాలరాజు పిలుపు మేరకు గురువారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల బి ఆర్ ఎస్ పార్టీ మరియు సింగిల్ విండో చెర్మన్ జంబుల ఆనంద్ రెడ్డి, సీనియర్ నాయకులు, కేటీ తిరుపతయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రానోజీ, ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వీధుల గుండా తిరుగుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రామాయంపేట మున్సిపాలిటీలో దోమల నివారణకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 22: మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో దోమల నివారణకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు దోమల మందు పాగింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి వీధిలో దోమల మందు వాకింగ్ చేపట్టి పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ....

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 22 మండలంలోని సుందరగిరి గ్రామంలో గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు ఆపదలో అందుబాటులో ఉండే పథకం ఈ సీఎం రిలీఫ్ ఫండ్ అన్నారు. అనంతరం సీఎం రిలిఫ్ ఫండ్ చెక్కులను గ్రామానికి చెందిన లబ్ధిదారులు జీల మల్లయ్య,పరశురాములు,లక్ష్మీ, రమేష్,ఎస్ కె ఇమామ్,కిష్టయ్యలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ డెలివరీ పూర్తి కావాలి.

**- జిల్లా చెడ్డ పేరు తెచ్చి మిల్లర్లు ను ఏట్టి పరిస్థితుల్లో ఉపేక్షించాం.**
**- జాప్యం వహించిన మిల్లర్లపై కలెక్టర్ ఆగ్రహం.**
**- - సకాలంలో సీఎంఆర్ పూర్తి చేయని మిల్లర్లను బ్లాక్ లిస్ట్ లో నమోదు చేస్తాం,**
**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 22): సీఎంఆర్ బియ్యాన్ని ఎఫ్సిఐ కి సకాలంలో అందించకుండా తీవ్ర జాప్యం వహించిన మిల్లులపై రూల్ పొజిషన్ ప్రకారం కేసులు నమోదు చేసి, క్రిమినల్ చర్యలు తీసుకోండి - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో , రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో 2023-24 ఖరీఫ్, రబి సీజన్ కు సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీ పై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ సీతారామారావుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 110 రైస్ మిల్లులు ఉన్నాయి వాటికి ఇచ్చిన లక్ష్యాలను త్వరితగతిన చేరుకొనవలెను రాష్ట్ర ప్రభుత్వం విధించిన గడువులోగా సెప్టెంబర్ 30లోగా సీఎంఆర్ డెలివరీ చేయాలని ఆదేశించారు. జిల్లా యంత్రాంగం నుండి ప్రభుత్వం నకు సకాలంలో నివేదికలు అందించాలి కావున మిల్లర్లు అందరూ దీన్ని పరిగణలో తీసుకుని త్వరగా సిఎంఆర్ లక్ష్యాన్ని చేరుకోవాలి. జిల్లాలో ప్రభుత్వం సేకరించిన ధాన్యం తీసుకున్న రైస్ మిల్లర్లు, సకాలంలో సీఎమ్మార్ అప్పగించడంలో తీవ్ర జాప్యం చేస్తున్న మిల్లర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల తర్వాత అధికారులు ఆయా రైస్ మిల్లుల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన ధాన్యం నిల్వలు విజిలెన్స్ తనిఖీ చేసి, నిల్వల్లో వ్యత్యాసం వచ్చిన మిల్లర్లపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో సిఎన్ఆర్ పెండింగ్ పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. రైస్ మిల్లర్లు, అత్యంత ప్రాధాన్యతనిస్తూ రైస్ మిల్లుల వారీగా పూర్తిస్థాయి పర్యవేక్షణ చేయాలని అధికారులకు తెలిపారు. మిల్లర్లు పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు మిల్లింగ్ జరపాలన్నారు. సీఎంఆర్ రైస్ డెలివరీ లక్ష్యాన్ని చేరుకొని మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, నిర్ణీత సమయంలోగా అందజేయని వారిపై 6ఏ కింద కేసులు బుక్ చేస్తామని, మిల్లును బ్లాక్ లిస్టులో పెట్టడంతో పాటు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. సకాలంలో సీఎంఆర్ పూర్తి చేయని మిల్లర్లను బ్లాక్ లిస్ట్ లో నమోదు చేస్తాం అని స్పష్టం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాను రాష్ట్రస్థాయిలో జిల్లాకు చెడ్డ పేరు తెచ్చే ఏ ఒక్క మిల్లును కూడా ఉపేక్షించమని చెప్పారు, రానున్న వారం రోజుల్లో ఇంకా ఇవ్వాల్సిన సీఎంఆర్ మేరకు రోజువారి ప్రణాళికతో మిల్లింగ్ జరిపి డెలివరీ చేయాలని మిల్లర్ల కు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 30 వరకు డెడ్ లైన్ విధించిన విషయాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. అధికశాతం పెండింగ్లో ఉంచుకున్న మిల్లర్ల నుండి ఇతర మిల్లర్లకు వరి ధాన్యాన్ని బదలాయించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమయానుగుణంగా ప్రభుత్వానికి బియ్యాన్ని అందించే మిల్లులకు జిల్లా యంత్రాంగం తరపున అట్టి మిల్లులకు ఎల్లవేళలా పూర్తి సహకారం అందిస్తుందని, అలాంటి వారిని గుర్తించి ఇంకా ఆదనంగా వరి ధాన్యాన్ని అందజేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, డిఎం ఆఫీస్ ఏయం రాజేందర్, , జిల్లాలోని రైస్ మిల్లర్లు, డిటిలు, తదితరులు పాల్గొన్నారు.

## ముప్కాల్ మండల నూతన ఎస్సైగా వి. రజనీకాంత్ బాధ్యతల స్వీకరణ

నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండల నూతన ఎస్.ఐ.గా గురువారం రోజు వి. రజినీకాంత్ బాధ్యతలు స్వీకరించారు. ముప్కాల్ మండల ఎస్ఐ గా విధులు నిర్వర్తించిన సి.హెచ్. భాస్కర్ చారి కుంటాల పోలీస్ స్టేషన్కు బదిలీపై వెళ్లారు. నూతన ఎస్ ఐ గా బాధ్యతలు స్వీకరించిన వి. రజనీకాంత్ గతంలో నిర్మల్ జిల్లాలోని కల్లూరు, కుంటాల మండలాల ఎస్.ఐ.గా, విధులు విధులు నిర్వర్తించినట్లు నూతన ఎస్సై తెలిపారు.

## సిద్దిపేట భరోసా సెంటర్ ను సందర్శించిన రాష్ట్ర భరోసా సెంటర్ ప్రాజెక్టు మేనేజర్



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ఫోక్సో లైంగిక వేధింపుల గురైన మహిళలకు బాలికలకు భరోసానిస్తున్న భరోసా సెంటర్లులి ఈ సందర్భంగా భరోసా సెంటర్ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు సెంటర్లో ఉన్న ఈక్విట్మెంట్ పిల్లలు ఆడుకోవడానికి కేటాయించిన వస్తువులు ఉన్న ఫర్నిచర్ ను పరిశీలించారు. రేంజి జార్జి జోసెఫ్ మాట్లాడుతూ అన్ని భరోసా సెంటర్ల కంటే సిద్దిపేట భరోసా సెంటర్ ఆహ్లాదకరంగా ఉందని సిబ్బందిని అభినందించారు. భరోసా సెంటర్ కు కావలసినంత ఫర్నిచర్ త్వరలో అందజేస్తామని తెలిపారు. త్వరలో సిబ్బందిని కూడా పెంచుతామని తెలిపారు. నమోదు అవుతున్న కేసుల గురించి తెలుసుకున్నారు. భరోసా సెంటర్ కు వచ్చే పిల్లలకు మహిళలతో వారి మనోభావాలు దెబ్బతీయకుండా మర్యాదగా మాట్లాడి వారు సమస్యలు పరిష్కరించాలని వారికి కావలసిన లీగల్ సపోర్ట్ అందజేయాలని సిబ్బందికి సూచించారు. ఫోక్సో కేసులలో శిక్షల శాతం పెంచాలని సిబ్బందికి సూచించారు. భరోసా సెంటర్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. భరోసా సెంటర్ అందిస్తున్న సేవలను తెలుసుకొని సిబ్బందిని అభినందించారు. పోక్సో కేసులలో శిక్షల శాతం పెంచే విధంగా బాధితులను మోటివేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, భరోసా సెంటర్ సిబ్బంది వినోద కోఆర్డినేటర్ మరియు కౌన్సిలర్, సౌమ్య లీగల్ సపోర్ట్ పర్సన్, హరిత రెడ్డి సపోర్ట్ పర్సన్, స్వాతి రిసెప్షనిస్ట్, మహిళా హోంగార్డులు, నవనీత, అనుష, తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన యువకుని ఆచూకీ తెలిస్తే



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 22 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామానికి చెందిన జగరంపల్లి జయరాజ్ 36, సంవత్సరాలు అనే వ్యక్తి ఈనెల 10 పదవ తేదీన పాలెం గ్రామంలోని తన ఇంటి నుండి నిజామాబాద్ వెళుతున్నానని ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పి వెళ్లాడని, ఇప్పటివరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులైన తండ్రి జగరంపల్లి వెంకన్న మోర్తాడ్ పోలీస్ స్టేషన్లో గురువారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రం తెలిపారు. ఈ వ్యక్తిని గుర్తు పట్టడం కోసం తెలుపు రంగులో ఉంటాడని, ఎత్తు 5.9. వరకు ఉంటాడని, ఈ వ్యక్తి ఎవరికైనా కనిపించిన యెడల , స్థానిక పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని, ఎస్సై విక్రం కోరారు.

## విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన: స్వచ్ఛంద సంస్థ

తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 22 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రిన్స్ పైపు వారి సహకారంతో నారాయణ్ ఖేడ్ మండలంలోని ఛాప్టర్ కే ర్యాకల్, అబ్బెంద, బాదాల్గావ్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఎంపిక చేయబడిన విద్యార్థులకు గురువారం 150 సైకిళ్ళని, 150 బ్యాగ్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ హాజరై నారాయణఖేడ్ ఇలాంటి సేవలు అందించడం చాలా అభినందనీయమని అన్నారు. ఇంకా ఇలాంటి సేవలు [redacted]

## అమ్మ పేరు మీద ఒక మొక్క నాటుదాం



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్ట 22 వనమహోత్సవంలో భాగంగా నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమంలో గురువారం మండల వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. సుందరగిరి జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ఆవరణలో మండల తహసీల్దారు రమేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అలాగే పొంబండ దగ్గర మండల ప్రత్యేక అధికారి పి శ్రీనివాస్, తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో ఖాజా మొయినుద్దీన్ లు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ అమ్మ పేరు పైన ఒక మొక్కను నాటి ... అమ్మ పైన ఎంత గౌరవం ఉంటుందో... అంతే గౌరవంతో మొక్కలను సంరక్షించాలన్నారు. అది భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పర్యావరణాన్ని రక్షించుకుంటేనే భావితరాలకు మనుగడ ఉంటుంది, పకృతి తల్లి లాంటిది దానిని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి, ఉపాధి హామీ ఏపిఓ రాజయ్య, టెక్నికల్ అసిస్టెంట్ అంజలి, పంచాయతీ కార్యదర్శులు కె రమేష్, పత్తెం మంజుల, ఫీల్డ్ అసిస్టెంట్లు తాళ్లపల్లి సత్యనారాయణ, రమేష్ స్థానిక నాయకులు దాసరి ప్రవీణ్ కుమార్ నేత, ఎనగందుల లక్ష్మణ్, గందె రాజయ్య, జీల శ్రీకాంత్, నునుగొప్పుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని' ఎజన్సీలకు ఇవ్వొద్దు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 22): తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను ఏజన్సీ లకు ఇచ్చే ప్రతిపాదలను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలనీ పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ మరియు ప్రధాన కార్యదర్శి ఎస్ సాయి రెడ్డి గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు, వేతనాలు, ఇతర సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఉపాధి కల్పించాలని. సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు ప్రభుత్వం అధ్యయనం చేయాలని సూచించడం తగదని పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనలను వెంటనే ఉప సంహరించుకోవాలని వారు కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 54,201 మంది మధ్యాహ్న భోజన కార్మికులు 25 వేల పాఠశాలల్లో, 24 లక్షల మంది విద్యార్థులకు వేడివేడి భోజనం వండి పెడుతున్నారని పేర్కొన్నారు. వారు 24 ఏండ్లుగా అనేక కష్టనష్టాలకు ఓర్చి పనిచేస్తున్నారనీ, వారిలో అత్యధికులు ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక తరగతుల వారే ఉన్నారనివివరించారు. ఏజన్సీలకు ఇస్తే 54 వేల మంది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడతారని వాపోయారు. ప్రభుత్వం తమ మ్యానిఫెస్టోలో ప్రకటించిన రూ.10 వేలను వెంటనే అమలు చేయాలనీ, పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలని కోరారు. గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలనీ, అవసరమైన గ్యాస్ను సబ్సిడీపై ఇవ్వాలని విన్నవించారు. అక్రమ తొలగింపులు అరికట్టాలనీ, రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులివ్వాలని డిమాండ్ చేశారు.

## రైతుల పేరుతో బీఆర్ఎస్ పార్టీ ధర్నాలు చేయడం సిగ్గుచేటు




హుస్నాబాద్, ఆగస్టు 22 (తెలంగాణ కెరటం ప్రతినిధి) రైతుల పేరుతో బీఆర్ఎస్ పార్టీ ధర్నాలు చేయడం సిగ్గుచేటని పీసీసీ సభ్యులు, హుస్నాబాద్ మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి తీవ్రంగా మండిపడ్డారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో లింగమూర్తి మాట్లాడుతూ, పైవిధంగా వ్యాఖ్యానించారు. రుణమాఫీలో లబ్ది పొందిన నాయకులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ధర్నా చేయడం హాస్యాస్పదమని ఆపార్టీ వైఖరి చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించునట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. గత అసమర్ధ ప్రభుత్వంలో రైతులకు రూ. లక్ష కూడా రుణమాఫీ చేయలేదని, ఇప్పుడేమో రైతుల పేరుతో మొసలి కన్నీరు కారుస్తూ బీఆర్ఎస్ పార్టీ ధర్నాలు చేయడాన్ని తప్పుపట్టారు. ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, దేశంలోనే ఘనత వహించిందని అన్నారు.

ఇప్పటి వరకు దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒకేసారి రూ. రెండు లక్షలు రుణమాఫీ చేసిన దాఖలాలు లేవని స్పష్టం చేశారు. అనివార్య కారణాల వలన కొంత మంది రైతులకు పేర్లు తప్పు పడినా లేక అకౌంట్ నెంబరులో ఏమైనా పొరపాటు ఉంటే సవరణ చేసి రైతు రుణమాఫీ అందే ప్రక్రియను వ్యవసాయ శాఖ అధికారులు కొనసాగిస్తున్నారని చెప్పారు. అర్ధం పర్ధం లేకుండా మంత్రి పొన్నం ప్రభాకర్ ను విమర్శించడం సరికాదన్నారు. మాది ప్రజా ప్రభుత్వమని ఈ ప్రాంత ప్రజలు, రైతుల శ్రేయస్సు కోసం గౌరవల్లి ప్రాజెక్టు కాల్వల నిర్మాణం పనులు చేపట్టేందుకు రూ. 437 కోట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ మంజూరు చేయించారని అన్నారు. ఛాలెంజ్ చేస్తున్నాం గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా రైతులకు రెండు పంటలకు సరిపడా నీళ్లు కనుక అందించకుంటే వచ్చే నాలుగు సంవత్సరాల తర్వాత ఎమ్మెల్యేగా మా నాయకుడు పోటీ చేయబోరని ఈ సవాళ్లు స్వీకరిచే ధైర్యం మీకు ఉందా అంటూ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్, వైస్ చైర్మన్లు బొలిశెట్టి శివయ్య, ఎగ్గిడి అయిలయ్య, కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ మండల అధ్యక్షులు బంక చందు, హుస్నాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు వల్లపు రాజు, పున్న లావణ్య సది తోపాటు [redacted] పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆశ చూపి.. బలి చేసి

- ఉమ్మడి జిల్లాలో రూ. లక్షలు పోగొట్టుకున్న బాధితులు
- కొంపముంచిన 'రెట్టింపు' కోరికలు !
- డబ్బులు డబుల్ చేస్తామని ఆన్లైన్లో రూ.కోట్లు సేకరణ
- విత్డ్రా చేయకుండా ఆప్షన్ ఎత్తేసిన ఓ యాప్ నిర్వాహకులు
- సొమ్ము చేసుకున్న నిర్వాహకులు




తెలంగాణ కెరటం ఆగస్టు 22 కొమురం భీం ఆసిఫాబాద్ ( కౌటాల) : తమ వద్ద డబ్బులు పెట్టుబడి పెడితే స్వల్ప కాలంలోనే రెట్టింపు అవుతాయని నమ్మించి ఓ విదేశీ ఇన్వెస్ట్మెంట్ యాప్ సంస్థ నట్టేట ముంచడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. గత కొద్ది రోజులుగా ఆన్లైన్ వేదికగా రూ.కోట్లలో పెట్టుబడుల రూపంలో ఖాతాల్లో జమ చేసుకుంది. ఆశతో యాప్లో పెట్టుబడి పెట్టిన డబ్బులే తిరిగి వచ్చేలా లేకపోవడంతో ఏం చేయాలో తెలియక పెట్టుబడిదారులు ఆందోళన చెందుతున్నారు. బాధితులు తెలిపిన ప్రకారం.. గత కొంత కాలంగా ఓ యాప్ సంస్థ మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాలతోపాటు రాష్ట్రంలో పలు చోట్ల స్వల్ప కాలంలోనే డబ్బును రెట్టింపు చేస్తామంటూ యాప్ సంస్థ విస్తృతంగా ప్రచారం చేసింది. చాలామంది ఆశపడి రూ. లక్షల్లో పెట్టుబడి పెట్టారు. రోబోటిక్స్, ఏఐ, ఇంటెలిజెన్స్, డివిడెం డ్లు, డేటా ప్రాడక్ట్స్, ఆయిల్ ఫ్యూచర్స్ ఇలా పలు రకాలుగా చెబుతూ రూ.300నుంచి రూ.2కోట్ల వరకు పెట్టుబడి పెట్టే అవకాశం ఇచ్చింది. పెట్టు బడిని బట్టి డబ్బు పెరుగుదల ఉంటుందని

చెబుతూ, కనీసం ఒక రోజు నుంచి వారం, నెల, మూడు, ఆరు నెలలు, సంవత్సరం వరకు రెట్టింపు డబ్బులు పొందేలా గడువు విధించారు. మొదట కొందరికి వచ్చాయంటూ ప్రతీ వారాంతాల్లో పట్టణాలు, గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. దీంతో సింగరేణి, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యో గులు, మహిళలు, వ్యాపారులు భారీగా పెట్టుబడు లు పెట్టారు. ఇందులో రెండు రోబోట్స్ రకం ప్రాడ క్ట్స్ కొనుగోలు చేస్తే, ఒకే రోజులో పెట్టిన మొత్తానికి సమంగా రెట్టింపు అవుతాయని చెబితే, అనేక మం ది. ఈ ప్రాడక్ట్స్ కొనుగోలు చేశారు. తీరా నగదు విత్ డ్రా చేసుకునే గడువు రాగానే విత్డ్రా ఆప్షన్ తీసేయ డంతో పెట్టుబడిదారులు ఆందోళన చెందుతున్నారు. మంగళవారం యాప్లో అనేక మందికి డబ్బులు విత్ డ్రా చేసుకోవాల్సి ఉంది. నిర్వాహకు లు పెట్టుబడిదారుల అకౌంట్ల ఐపీ అడ్రస్ల తేడా గుర్తించామంటూ చెబుతూ, మళ్లీ అకౌంట్లు యాక్టివ్ కావాలంటే డబ్బులు కట్టాలని ఓ నోటీసు పంపిం ది. ఆ డబ్బు కట్టకపోతే నకిలీ ఖాతాలుగా గుర్తిస్తా మని పేర్కొంది. మళ్లీ అకౌంట్ యాక్టివ్ కోసం కొం దరు రూ.200 నుంచి రూ.26888 దాకా చెల్లిస్తు న్నారు. కానీ కొందరు పెట్టుబడుదారులు ఇదంతా నమ్మశక్యం లేదంటూ తాము కట్టిన డబ్బులే తిరిగి ఇవ్వాలని యాప్లో చేర్పించిన వారిని అడిగితే సరైన సమాధానం రావడం లేదని వాపోతున్నారు. దీనిపై సైబర్ సెక్యూరిటీ విభాగంలో ఫిర్యాదు చేసేందుకు బాధితులు సిద్ధమవుతున్నారు.

**ఖతం టాటా బై బై విసిఐ**

నార్నూర్ లో విసిఐ వేళల్లో ఇచ్చి లక్షల్లో కోట్లలో ఫ్రాడ్ చేసి వసూలు చేసింది. ఒక్కొక్కరు రీసెంట్ గా 70 000,90000, 56000 చొప్పున 50 మందికి పైగా వేశారూ. రక్ష బంధన్ పేరుతో భ్రమలో పడిపోయి 24 రోజుల్లోనే కరోడ్ పతి అవ్వాల ని ఆశతో లక్షల్లో పంపి ఇప్పుడీ సర్వర్ రాక, ఉన్న డబ్బులు విడ్రల్ అవ్వక ఘరానా మోసం చేసారు. స్పెషల్ గా నార్నూర్ మండలంలోని గదిగుడా, జైనూర్ వాసులు చాల నష్ట పోయారు. దుఃఖానికి కారణం కోరికలు, కోరికలను జయించిన వాడు మహాత్ముడు అని లార్డ్ బుద్ధ చెప్పిన కొటేషన్ గుర్తుకు వస్తుంది.

# రామయంపేట బంద్ ప్రశాంతం.

- హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో రామయంపేట బంద్.
- బంగ్లాదేశ్లో హిందువులపై దాడికి నిరసనగా బందు.
- బందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వ్యాపార, వాణిజ్య, విద్య సంస్థలు.




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 22: బంగ్లాదేశ్లో హిందూ ఆడబిడ్డల పైన, హిందూ దేవాలయాల పైన జరుగుతున్న మారణకాండలకు నిరసనగా గురువారం రామాయంపేట పట్టణంలో బంధు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బందుకు పట్టణ వ్యాపార వాణిజ్య వర్తక విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బందుకు మద్దతు ప్రకటించి బందులో పాల్గొనడం జరిగింది. రామయంపేట హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందుగల ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది. అక్కడినుండి ర్యాలీగా బయలుదేరి పలు నినాదాలు చేస్తూ బస్టాండ్ ముందు నిరసన వ్యక్తం చేశారు. అక్కడినుండి సిద్దిపేట ఎక్స్ రోడ్లో గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి వారు మాట్లాడారు. బంగ్లాదేశ్లో హిందువులకు రక్షణ లేకుండా పోయిందని మానవత విచక్షణ కోల్పోయి ఆడవారిపై అత్యాచారాలు చేసి హత్యలు చేసే దుర్భర పరిస్థితి నెలకొందన్నారు. హిందువులకు సంబంధించిన దేవాలయం కూల్చివేయడంతో పాటు మారణకాండ సృష్టించి ఎందరో అమాయకుల చావులకు కరణం అవుతున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేయకుండా రామయంపేట పోలీసులు వారి వెంట ఉండి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు హిందూ సంస్థల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన డాక్టర్ పేట భాస్కర్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,22 : జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన చెదలు సత్యనారాయణ పటేల్ (సత్తన్న), జిల్లా ఉపాధ్యక్షుడు బందారి శంకర్ పటేల్ ను తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ తన నివాసంలో గురువారం ఘనంగా సన్మానించారు. జిల్లాలో మున్నూరుకాపు సంఘంను, వివిధ కుల సంఘాలను, ప్రజాసంఘాలను బలోపేతం చేసే దిశలో జిల్లా నూతన అధ్యక్షులు, కార్యవర్గం ముందుకు వెళ్ళాలని పేట భాస్కర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, మాదిగ కుల సంఘం అధ్యక్షులు శనిగారపు రాజేష్, కాపు సంఘం నాయకులు అదే రాజన్న, మానాలభూమయ్య, సుతారి నరేందర్, కోరవేణి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ఆస్కరాజు ను పరామర్శించిన

- జర్నలిస్ట్ కంచర్ల శివకుమార్



దుబ్బాక:ఆగస్టు22,(తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల దిశ పత్రిక జర్నలిస్ట్ ఆస్క రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొని సిద్దిపేట లోని శుశ్రుత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయంను తెలుసుకున్న (తెలంగాణ కెరటం) పత్రిక దుబ్బాక నియోజకవర్గం రిపోర్టర్ కంచర్ల శివకుమార్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని మనోధైరన్ని కల్పించారు.

# మొక్కలు నాటిన అధికారులు.




తెలంగాణ కెరటం. ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 22: నాటుదాం ఒక చెట్టు.. అమ్మ పేరు మీద అని కార్యక్రమంలో భాగంగా రామయంపేట మండలం అక్కన్నపేట,- ఝాన్సీ లింగాపూర్ రోడ్డుకు ఇరువైపులా అధికారులు గురువారం మొక్కలు నాటి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రామయంపేట ఎంపీడీవో సజాలో ద్దిన్, పంచాయతీ కార్యదర్శి సరితా దేవి, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు ఉపాధి కూలీలతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సజాలుద్దీన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మనకు వీటి అవసరం ఎంతో ఉంటుందని పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను జాగ్రత్తగా సంరక్షించాలని ఆయన పేర్కొన్నారు.

# కూలిపోయిన సంపు పైకప్పు.

-తప్పిన పెను ప్రమాదం.




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 22: మెదక్ జిల్లా రామయంపేట మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో నీటి సంపు ప్రమాదకరంగా మారింది. నీటి సంపు పై ఉన్న పైకప్పు గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల కుప్పకూలిపోయింది. దీంతో పైకప్పు లేక ప్రమాదకరంగా మారిపోయింది. వేలాదిమంది ఆర్టీసీ బస్టాండ్ లోకి వచ్చి పోతున్న క్రమంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున స్థానిక ఎస్సై బాల్రెడ్డి ఘటన స్థలానికి పరిశీలించి మరమ్మతు పనులు ఆర్టీసీ అధికారులను తొందరగా పూర్తి చేయాలని వారికి సూచించారు. నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ ఆవరణలో ఈ సంపు వల్ల ఎలాంటి ప్రమాదం జరగకుండా రక్షణ చర్యలు చేపడతామన్నారు. ప్రతిరోజు వందలాది ప్రయాణికులతో పాటు విద్యార్థులు బస్టాండ్లకు వస్తారని చిన్నపిల్లలు చూసుకోకుండా అటువైపు వెళ్తే ప్రమాదం జరిగే అవకాశం ఉందని అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# షెడ్యూల్డ్ కులాల వర్గీకరణను వ్యతిరేఖించే ఎవరైనా రాజ్యాంగ వ్యతిరేకులే

- BSP నా దృష్టిలో రాజకీయ పార్టీ నే కాకుండా పోయింది
- ఎమ్మెస్ ఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు జాలని బలరాం మాదిగ



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగష్టు 21, కాన్సీరామ్ సిద్ధాంతాలకు పూర్తి విరుద్ధంగా నేడు బిఎస్పి పార్టీ వ్యవహరిస్తుంది కాబట్టి ఆ పార్టీ పూర్తి అస్తిత్వాన్ని కోల్పోయి పాతాళానికి వెళ్ళిందని జాలని బలరాం అన్నారు. వారు మాట్లాడుతూ నీలాంటి వ్యక్తి మా జాతి నాయకురాలని చెప్పుకోవడానికి సిగ్గుచేటుగా ఉందని అన్నారు.కాన్సీరామ్ సిద్ధాంతాలకి తూట్లు పొడిచిన మాయావతి అని,ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంతా అని కాన్సీరామ్ అంటే,షెడ్యూల్డ్ కులాల వర్గీకరణను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టు తీర్పుకి విరుద్ధంగా ప్రవర్తిస్తూ తన స్వలాభం కోసం కాన్సీరామ్ వారసురాలిగా కన్న తండ్రి సిద్ధాంతాలని తుంగలో తొక్కుతుందని అన్నారు.


# సీడీసీ చైర్మన్ ఎండి షాదుల్ ప్రమాణ స్వీకారం



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు22) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల జమ్గ బి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండి షాదుల్ గురువారం మాగి షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు.

ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి హాజరై మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఛైర్మన్ కూడా రైతుల సంక్షేమ కోసం పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

# దేశంలో పెండింగ్ కేసులు పెరిగిపోతున్నాయి



భారత దేశంలో ఉన్న వ్యవస్థ లో న్యాయవ్యవస్థకు చాలా విశిష్టత ఉంది, మానవునికి, నేటి ఆధునిక కాలంలో ఏదైనా అన్యాయం జరిగిన, హక్కుల కు ఇబ్బందులు ఏర్పడిన, మనమందరం దైవంగా భావించి మనం న్యాయం కోసం వెళ్ళేది, కోర్టు లోకి అని చెప్పుకోవచ్చు, అలాంటి కోర్టు లలో న్యాయం వెంటనే దొరుకుతుందా? ప్రజలు న్యాయం అందని ద్రాక్ష లాగా ఉంది అని ప్రజలు అనుకుంటున్నారు, కోర్ట్ లలో ఏండ్ల తరబడి సమయం పట్టే విధంగా తయారయ్యింది, బాధితులు తిరిగి తిరిగి చివరికి న్యాయం దక్కదని చాలా మంది విసుగు చెందుతున్న వైనం మన దేశంలో చూడచ్చు.

**పెరుగుతున్న పెండింగ్ కేసులు:**

దేశం లో రోజూ రోజూ పెండింగ్ కేసులు సంఖ్య గణనీయంగానే పెరిగిపోతున్నాయి, సుమారు ఐదు కోట్ల దాటింది, అందులో సివిల్, క్రిమినల్, తదితర రకాల కేసులు ఉన్నాయి, ఒక్క సుప్రీం కోర్టు లోనే ఎనభై వెలకు పైగా పెరిగాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి లెవల్లో అయితే అత్యధికంగా ఉన్నాయి, ముప్పై ఏళ్లకు పైబడిన కేసులు కూడా లక్ష పైగా ఉన్నాయి, ఇవి ఇంకా కోర్టు లో, పెండింగ్ లోనే మగ్గుతున్నాయి, కొన్ని కేసుల్లో అయితే కాక్షిదార్లు కూడా ఉన్నారో లేదో తెలియదు, వెంటనే న్యాయం చేసే పరిస్థితి లు నేడు లేదు. న్యాయా వ్యవస్థ లో ముఖ్యంగా న్యాయమూర్తుల,కొరత, మౌలిక వసతులు లేకపోవటం, సరైనా సదుపాయాలు లేకపోవటం, కొత్త న్యాయమూర్తుల నియమకాం లేకపోవడం, సరిన స్టాఫ్ కూడా సరిగ్గా లేకపోవటం వంటి కారణాలు ఉన్నాయి, అటు ప్రభుత్వాలు సైతం జ్యుడీషియల్ లో పెద్ద మొత్తంలో బడ్జెట్ కేటాయింపులు చెప్పుకోదగ్గ స్థాయిలో పెంచకపోవటం కూడా ఒక బలమైన కారణం గా చెప్పవచ్చు.

**మధ్యవర్తిత్వం పెంచాలి:**

హైకోర్టు,జిల్లా కోర్ట్, తాలూకా కోర్టు లలో ఉన్న పెండింగ్ కేసులను త్వరగా పరిష్కారం కొరకు వెంటనే, ఒక డ్రైవ్ నీ ఏర్పాటు చేసి, మధ్యవర్తిత్వం ద్వారా అర్బిటేషన్ యాక్ట్ ప్రకారం కొన్ని ఏళ్ళ తరబడి మగ్గుతున్న కేసులను వెంటనే తీసి తీరితగతిన పరిష్కారం చేయాలి, దావా పడగానే మధ్యవర్తిత్వం కోసం అవకాశం ఇవ్వాలి, దీని ద్వారా కొంత మేర పెండింగ్ కేసులుకు పరిష్కారం దొరుకుతుంది.

**గ్రామ న్యాయాలయాలు పెట్టాలి**;

పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు అన్నారు, అటువంటి గ్రామీణ ప్రాంతాల్లో కూడా 2008 లలో అప్పటి ప్రభుత్వం గ్రామం న్యాయాలయాలు యాక్ట్ తీసుకువచ్చింది, సమస్య వెంటనే గ్రామీణ స్థాయి లో వెంటనే విచారణ చేపట్టి వెంటనే పరిష్కారం చేయాలనీ ఉద్దేశం తో తెచ్చారు, కానీ నేటికీ అది అమలుకు నోచుకోలేదు, ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలు కూడా పట్టించుకోవడం లేదు, న్యాయాలయాలు ఏర్పాటు చేసి సమస్యను అది లోనే అంతం చేసే విధంగా చూడాలి.

**కోర్టుల పై నమ్మకం కోల్పోవటం:**

అయితే న్యాయ వ్యవస్థ పైన రోజూ రోజూ ప్రజలకు నమ్మకం కోల్పోతుంది అని అనడం లో ఎలాంటి అతిశయోక్తి లేదు, ఎందుకంటే ముఖ్యంగా దావాలు ఏళ్ళ తరబడి సమయం పట్టడమే దీనికి ప్రదాన కారణంగా చెప్పవచ్చు. న్యాయం కోసం కోర్టు కి వెళ్తే అక్కడ కూడా వెంటెన్ దొరకకపోతే ఇక సామాన్యుడి పరిస్థితి ఎంటి అని చెప్పవచ్చు, కాబట్టి ప్రభుత్వాలు, న్యాయమూర్తులు, కూడా స్పీడి జస్టిస్ ద్వారా న్యాయం ఇచ్చే విధంగా చేయాలి అని కోరుకుందాం, న్యాయ వ్యవస్థ పై నమ్మకం కలిగే విధాంగ్ చేయాలి.

**సౌత్ లో మరో సుప్రీం బెంచ్ పెట్టాలి:**

సువిశాల భారతదేశంలో వివిధ స్థాయిలలో వివిధ రకాల కోర్టులు పనిచేస్తాయి, అందులో రాష్ట్రం లో హై కోర్టు లు జిల్లా స్థాయి లో జిల్లా కోర్ట్ లు ఉంటాయి, అయితే క్రింది కోర్టు ఇచ్చిన తీర్పు, నచ్చకపోతే పై కోర్టు వెళ్ళడానికి వెసులుబాటు ఉంటుంది, ఇలా సవాల్ చేయడానికి పై కోర్టు వెళ్ళవలసి వస్తుంది, అందులో సుప్రీంకోర్టుకి వెళ్ళాలి అంటే ఢిల్లీ కి వెళ్ళాలి, అయితే సౌత్ ఇండియా నుండి వెళ్ళడానికి అక్కడ ఉన్న న్యాయవాదులకు అధిక ఫీజు లు ఉంటాయి, అదేవిధంగా అది కొంచెం ఖర్చుతో కూడుకున్న పని గా చెప్పవచ్చు, అదే సుప్రీంకోర్టు బెంచ్ ను అదనంగా సౌత్ ఇండియా కి ఎర్పాటు చేస్తే సౌత్ లో ఉన్న రాష్ట్రాలకు చాలా అనుకూలంగా ఉంటుంది, అందులో కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, వంటి రాష్ట్రాలకు ఉపయోగంగా ఉంటుంది, ఎంతో మంది సుప్రీం కోర్టుకి వెళ్ళలేని వాళ్ళు ఇక్కడ న్యాయం కోసం వెళ్ళే అవకాశం ఉంటుంది, కాబట్టి అటు సౌత్ ఇండియా రాష్ట్రాలు కూడా ఆలోచన చేసి సౌత్ లో బెంచ్ పెట్టే విధంగా అందరూ కలిసి పోరాటం చేయాలి. ఇది ఏమయినప్పటికీ ప్రభుత్వాలు పెండింగ్ కేసులను సత్వర పరిష్కారం చేయాలని కోరుకుందాం... జై హింద్

**– కిరణ్ ఫిషర్ అడ్వకేట్ తెలంగాణ రాష్ట్రం**
**సెల్: 7989381219**

# భూములు కొనేటప్పుడు జాగ్రత్తగా లేకుంటే మీ డబ్బులు వృధానే: ఎస్ఐ సిర్గపూర్

– ఎస్ ఐ డి.వెంకట్ రెడ్డి సిర్గాపూర్ మండలము లో

తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి న్యూస్ (ఆగస్ట్ 22) ఎక్కడో గుట్టల మీద ఉన్న భూమి నీ,పనికి రాని భూమినీ , ప్రాజెక్టు లో మునిగినా భూములకు ఉన్న రెవెన్యూ పట్టా పాసుబుక్ లో ఉన్న భూములను అమ్ముతారు జాగ్రత్త! మీరు భూమి నీ కొనేటప్పుడు భౌతికంగా ఉన్నదా! లేదా ! ఉంటే ఎక్కడ ఉంది ఎమ్మార్వో ఆఫీసు లో మీరే వెళ్లి చెక్ చేసుకోండి లేకుంటే మిమ్మలిని మోసం చేస్తారు. కొనే భూమి ఎక్కడ ఉంది అనేది మ్యాప్ లో గానీ మరియు ఎమ్మార్వో ఆఫీసు లో గానీ,ధరణి లో గానీ సర్వే నెంబర్ మ్యాప్ లో ఎక్కడ ఉందో తెలుసుకోవాలి ! పట్టా దారులు లేకుండా దళారులు మాట్లాడి మేము ఉన్నాము అని నమ్మిస్తే నమ్మవద్దు ! రోడ్ పక్కన లేదా రోడ్డు కొద్ది దూరం లో ఉంది తక్కువ రేట్ కు వస్తుంది అని





చెప్పితే అట్టి భూమి గురించి ఆలస్యం అయినా పరువాలేదు అన్ని తెలుసుకున్న తర్వాత నే ముందుకు వెళ్లాలి ! గ్రామం లో గానీ , మీకు తెలిసిన వారి ద్వారా గానీ కొనే భూమి లో ముందు ఎవరు కబ్జా లో ఉన్నారు ! కోర్టు కేసు లు గానీ, లిటిగేషనన్స్ గానీ ఉన్నాయో తెలుసుకోవాలి.కొనే ముందు మీకు ఎవరు తెలువకుంటే భూమి గురించి ఎమ్మార్వో ఆఫీసు లో గానీ , పోలీసు వారిని గానీ సంప్రదించి భూమి వివరాలు తెలుసుకోవాలి. ఏమి తెలుసుకోకుండా కొందరు మధ్య వర్తులని నమ్మి భూమి కొంటే మీరు మోసపోతారు జాగ్రత్త గా ఉండాలని పోలీసు వారి విజ్ఞప్తి.

# రాజకీయాల్లో అలుపెరుగని యోధుడు పట్లోళ్ల కృష్ణారెడ్డి

–నువ్వు చేసిన సేవలు మేము ఎన్నడు మరువలేము

తెలంగాణ కెరటం: నారాయణఖేడ్, నియోజకవర్గం ఆగస్ట్ 22,న్యూస్ఖేడ్ :రాజకీయాలలో అలుపెరుగని యోధుడు రాజకీయ ఖేడ్ గురువు దివంగత పి. కిష్టారెడ్డి 9వ వర్ధంతిసభ ఈనెల ఆదివారం 25వ తారీకు మా ఫంక్షన్ హాల్ లో శాసనసభ్యులు పట్లోల సంజీవరెడ్డి, అతని కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు అభిమాని రెడ్డి గారి సుభాష్ రెడ్డి . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో అలుపెరుగని యోధుడు రాజకీయ గురువు దివంగత మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి అని,అతను నియోజకవర్గంలో చేసిన సేవలు అమోఘమని అన్నారు. సాధారణ కార్యకర్తల స్థాయి నుండి రాజకీయాలు ప్రారంభించి తొలుత సర్పంచ్ పదవి నుండి మొదలుకొని ఎమ్మెల్యేగా ఎన్నికైన మహానుభావుడు దివంగత పట్లోళ్ల కిష్టారెడ్డి అని అన్నారు. 1989, 1999,2009,2014 అసెంబ్లీ ఎన్నికల్లో నారాయణఖేడ్ ఎమ్మెల్యే గా గెలుపొందారు. 1989 లో టీటీడీ సభ్యులుగా, 2009, 2014 పబ్లిక్ అకౌంటెంట్ కమిటీ పిఎసి చైర్మన్ గా ఎన్నో సేవలు అందించారు అని అన్నారు. ప్రజాసేవ కోసం ప్రజలకు న్యాయం



కోసం న్యాయవాదిగా పని చేశారని అన్నారు. అతను లేడు అని పదాన్ని కూడా ప్రజలు నమ్మలేకపోతున్నారని అన్నారు. ప్రజల గుండెలలో అతని అభిమానాన్ని చిరాస్థాయిలో నిలిచిపోయిన మహానేత పట్లోల కృష్ణారెడ్డి అని అన్నారు. అతను చేసిన సేవలు ప్రజల కోసం ప్రజా భివృద్ధి కోసం చేసిన సేవలు ఏ గ్రామంలో చూసినా తనకంటూ ఒక పేరు తెచ్చుకున్న మహానేత అని అన్నారు. ప్రజల బాగోగులు ప్రజల సేవలు చేసిన నాయకులకు ప్రజలు ఎప్పుడు మర్చిపోరని గుర్తు చేశారు. అప్పట్లో తన ఆధ్వర్యంలో నారాయణఖేడ్ నియోజకవర్గంలో అనేక రకాల ఉద్యోగాలను గ్రామ గ్రామాల అందించిన మహానేత అని అన్నారు. ఈనెల 25వ తారీకు ఆదివారం జరగబోయే వర్ధంతి సభకు భారీ ఎత్తున అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# కాంగ్రెస్ రైతు రుణమాఫీ పెద్ద మోసం..

**– నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి**
**– తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మాజీ ఎమ్మెల్యే**



తెలంగాణ కెరటం :న్యూస్ నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 22) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం రైతు రుణమాఫీపై మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశారని,రైతులను మోసం చేయడం కాంగ్రెస్ కి కొత్తేమి కాదని పరకాల మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారు అన్నారు.రుణమాఫీ పై మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రణం చేసేందుకు,అన్నదాతకు అండగా నిలిచేందుకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గారి పిలుపు మేరకు నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద వివిధ మండలాలు మరియు పట్టణానికి చెందిన రైతులతో కలిసి రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేశారు.కాంగ్రెస్ ఎన్నికల్లో చెప్పింది 40 వేలా కోట్లు,ఎస్ ఎల్ బి సి లో చెప్పింది 49 వేల 500 కోట్లు,కేబినెట్ లో చెప్పింది 30 వేల కోట్లు,మొన్న ప్రకటించింది 17900 కోట్లు,కానీ ఇప్పటివరకు రైతులకు చేరింది కేవలం 7500 కోట్లు మాత్రమేనని తెలిపారు.ముందు చెప్పిన రైతుల లెక్క మాత్రం 47 లక్షలు రుణమాఫీ చేసింది మాత్రం 17934 కోట్లు 22 లక్షల రైతులకు మాత్రమే..మిగతా రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డి మొత్తం రుణమాఫీ చేశామని డ్యాన్సులు చేస్తారు,ఇంకా రుణమాఫీ పూర్తి కాలేదని మంత్రులు చెప్తారు.ఈ పొంతనలేని మాటలతో రైతులను మళ్ళీ మోసం చేయాలని చూస్తే రైతుల పక్షాన బిఆర్ఎస్ పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఇప్పటికే రైతుబంధు ఎగ్గొట్టారు,అదే తరహాలో రుణమాఫి కూడా ఎగ్గొట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదటి సారి చేసిన లక్ష రుణమాఫీలోనే 35 లక్షల మంది రైతులకు 17 వేల కోట్లు మాఫీ చేసింది.మరి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీకి 18 వేల కోట్లు మాత్రమేనా అని ప్రశ్నించారు.ఈ ఒక్క మాట చాలు కాంగ్రెస్ చేసిన మోసం ఏంటో చెప్పడానికి.బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతు రుణమాఫీ,రైతుబంధు ద్వారా లక్షా రెండు వేల కోట్లు పారదర్శకంగా రైతుల ఖాతాల్లో జమచేస్తుందని గుర్తు చేశారు.రేషన్ కార్డు,ప్రభుత్వ ఉద్యోగం,ఇన్కమ్ టాక్స్,పాస్ బుక్కులో పేర్లు లేవంటూ కుంటూ సాకులు చెబుతూ,కొర్రీలు..కోతలు పెట్టి అన్నదాతలను నిండా ముంచింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం.బ్యాంకుల చుట్టూ..అధికారుల చుట్టూ రైతులు తిరగలేక అటు వ్యవసాయ పనులు చేసుకుంటూ ఆగమతున్నారు.రైతు భరోసాను ఎత్తగొట్టి రైతు రుణమాఫీ పేరుతో రేవత్ రెడ్డి చేసిన డ్రామా పేలయ్యింది.కాంగ్రెస్ చేతిలో దగాపడ్డ రైతన్నలు తిరగబడటానికి సిద్ధంగా ఉన్నారు.రేపటి నుండి కాంగ్రెసోళ్లు ఊళ్ళల్లో తిరగలేని పరిస్థితి ఉన్నటుందన్నారు.అసలు ఈ ప్రభత్వానికి రుణమాఫీ ఎంత అయ్యిందో తెలుసా..? లేదా..?.ఇప్పటికైనా ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షలు రుణమాఫీ అయ్యేదాకా ఆగేది లేదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ మెడలు వంచి రుణమాఫీ చేయిస్తాం.స్థానిక ఎమ్మెల్యే గారికి నియోజకవర్గ రైతులపైన నిజంగా ప్రేమ ఉంటే నియోజకవర్గంలో ఇంకా రుణమాఫీ కానీ రైతుల జాబితా సిద్ధం చేసి వెంటనే రుణమాఫీ చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసిలు నరసింహారెడ్డి, ఆంజనేయులు సీట్, జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ, రాజా మాజీ ఎంపీపీలు జంగం శ్రీనివాస్, మైపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశు రాం, కౌన్సిలర్ లు విటల్, ముజామిల్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, విఠల్ రావు పటేల్, రాంసింగ్, పండరి, నారాయణఖేడ్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ సాయి రెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ చారి,మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, తాజా మాజీ సర్పంచులు, తాజా మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు,పి ఎ సి ఎస్ చైర్మన్లు, పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, రైతులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒకటో వార్డు ప్రజలకు ఏ సమస్య వచ్చిన ముందుండి పరిష్కరిస్తా

**-ప్రజా సేవకుడు నిమ్మ యాదయ్య**



దుబ్బాక:ఆగస్టు22,(తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ ఒకటో వార్డు పరిధిలోని బీసీ కాలనీ నుండి డబుల్ బెడ్ రూమ్ లోకి వెళ్ళవలసిన రోడ్డులో కరెంటు స్తంభాలు గత ఐదు రోజుల కింద కింద పడడం జరిగింది.ఆ కింద పడిన స్తంభాలను చూసిన ప్రజా సేవకుడు నిమ్మ యాదయ్య వెంటనే విద్యుత్ అధికారులకు ఫోన్ ద్వారా సమస్యను చెప్పి వెంటనే పరిష్కరించాలని కోరారు. బుధవారం రోజున విద్యుత్ అధికారులు, సిబ్బంది దగ్గర ఉండి కరెంటు స్తంభాలను సరి చేయించారు.వెంటనే సమస్యను పరిష్కరించిన విద్యుత్ అధికారులకు మరియు సిబ్బందికి ప్రజా సేవకుడు నిమ్మ యాదయ్య ధన్యవాదాలు తెలిపారు.ఒకటో వార్డు ప్రజలకు ఏ సమస్య వచ్చిన ముందుండి పరిష్కరిస్తానని ఒకటో వార్డు ప్రజలకు ఎల్లప్పుడు సేవ చేస్తూ ఉంటానని నిమ్మ యాదయ్య భరోసానిచ్చారు.

# విద్యుత్ షాక్కు గాయమైన మల్లయ్యకు పరామర్శించిన ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్ట్ 22) సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలంలోని కడ్పల్ గ్రామానికి చెందిన గంగబోయిన మల్లయ్య విద్యుత్ షాక్ తో గాయమై చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి వారికి ఆర్థిక సహాయం చేసి పరామర్శించిన గుఱ్ఱపు మచ్చెందర్ ఫౌండేషన్ ఛైర్మెన్ గుఱ్ఱపు మచ్చెందర్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. వారితో పాటుగా ఏ ఎం సి మాజీ వైస్ చైర్మన్ బాషిత్,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు, కంగ్టి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గంగారాం,నమ్లిమెట్ గ్రామ తాజామాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి,కృష్ణపూర్ గ్రామ తాజామాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి,కడ్పల్ గ్రామ తాజామాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి గుఱ్ఱపు శ్రీనివాస్,హర్షవర్ధన్ రెడ్డి,ఉన్నారు.

# 21,4,5,వ వార్డులో అకస్మాత్తుగా తనిఖీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి..



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22: కామారెడ్డి పట్టణంలోని 21,4,5,వ వార్డులో పరిశీలించినా ఇందుప్రియ మాట్లాడుతూ ఈ మేరకు త్రాగునీరు సమస్య మరియు, రోడ్లను,మురి కాలువలను, శుభ్రం దగ్గరుండి చేయించారు పనులను ఎప్పటికప్పుడు శుభ్రత చేస్తూ ఉండాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు పరిశుద్ధ నిర్వాహనకు అత్యంత ప్రాధాన్యతాన్నిస్తున్నామని ఆమె అన్నారు మరియు జోన్ 1,జోన్ 2, గా మాస్ క్లీనింగ్ కొరకు పెట్టడం జరిగిందని చైర్పర్సన్ తెలియజేయడం జరిగింది, అలాగే గొల్లవాడలోని బుర్ర మత్తడి కాలువను కూడా పరిశీలించారు ఈ కార్యక్రమంలో,మున్సిపల్ కమిషనర్ సుజాత, వార్డ్ కౌన్సిలర్,తాటి ప్రసాద్ లావణ్య,జహీరా బేగం యామిన్,పాత శివ కృష్ణమూర్తి,పిడుగు మమతా సాయిబాబా,మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

**-బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్**



దుబ్బాక:ఆగస్టు22,(తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా పెద్దగుండవల్లి గ్రామ వాస్తవ్యులు బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేపూరి శేఖర్ గౌడ్ తమ్ముడు మహేష్ గౌడ్- మాహిక ల వివాహం సందర్భంగా వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి అబ్బుల రాజలింగం గౌడ్, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఇన్చార్జ్ పాపని సురేష్ గౌడ్, భీమసేన, మహేంద్ర గౌడ్,భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహ స్థాపన పూజా కార్యక్రమం




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,22 : కోరుట్ల భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పట్టణంలోని శివాజీ చౌరస్తా వద్ద ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటులో భాగంగా భజరంగ్ దళ్ కార్యకర్తలు స్థానిక హిందూ సంఘాల నాయకులతో కలిసి గురువారం శివాజీ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి, పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భజరంగ్ దళ్ నాయకులు మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్ జంక్షన్ వద్ద హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలనీ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఇటీవల మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ లకు వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. స్థానిక కమిషనర్ ఈ విషయంపై కౌన్సిల్ లో చర్చించి నిర్ణయం కోసం తెలియజేస్తానని తెలిపి, బుధవారం రాత్రి సమయంలో పనులు ప్రారంభించడంతో భజరంగ్ దళ్ కార్యకర్తలు గురువారం కల్లూర్ రోడ్ జంక్షన్ వద్ద శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేస్తూ హిందూ సంఘాల నాయకులతో కలిసి శివాజీ విగ్రహ స్థాపన పూజ కార్యక్రమం నిర్వహించారు.

# ఆంక్షలు లేకుండా రైతులందరికీ 02 లక్షల రుణ మాఫీ చేయాలి

**– కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,22 : ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ 02 లక్షల రుణ మాఫీ చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులపై వ్యతిరేకంగా విధానాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో గురువారం కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన రైతు ధర్నా కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణాన్ని మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి తరఫున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రుణమాఫీ ప్రయోజనం పొందకపోవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు లక్షల వరకు అందరికీ రుణమాఫీ అయ్యిందని చెబుతుంటే, మంత్రులు మాత్రం ఇంకా రుణమాఫీ పూర్తి కాలేదని, కార్యక్రమం ఇంకా కొనసాగుతుందని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ఎవరికీ తోచిన విధంగా వారు మాట్లాడుతూ రైతన్నలను ఆయోమయానికి, ఆవేదనకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐరేని రవీందర్ గౌడ్ ఆకస్మికంగా మృతి.

**– రామాయంపేట రెడ్డి కాలనీలో విషాదం.**
**-ప్రగాఢ సంతాపం తెలిపిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 22:ఆకస్మికంగా గురువారం మధ్యాహ్నం మాజీ ప్రధానోపాధ్యాయుడు రెడ్డి కాలనీలో మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఆకస్మికంగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఈయన మృతి పట్ల పలువురు కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపిన రామాయంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాపుయాదగిరి.


# తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసిన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22:
రాష్ట్ర సచివాలయంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి
(ఎస్ సి/ ఎస్ టి/ ఓ బి సి/ (మైనారిటీస్) సంక్షేమం గురించి చర్చించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్...

# సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై సమీక్ష హర్షణీయం

**– అంకన్నగారి నాగరాజ్ గౌడ్**



తెలంగాణ కెరటం కామారెడ్డి/బీబీపేట్, ఆగస్టు 22 డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి స్థల పరిశీలన చేయడం పట్ల కాంగ్రెస్ నాయకులు అంకన్న నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు అనువైన స్థలం కోసం సీఎం, డిప్యూటీ సీఎంలు స్వయంగా తిరిగి పరిశీలించడం విగ్రహ ఏర్పాటు విషయంలో రాజకీయం చేస్తున్న ప్రతిపక్ష పార్టీకి చెంపపెట్టు అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీలు ఇచ్చిన విధంగా అమలు చేస్తుంటే ప్రజాదరణ చూసి ఓర్వలేకపోతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర అధికారిక కేంద్రమైన సచివాలయ భవనంలోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని సగర్వంగా, సగౌరవంగా తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. మంగళవారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలో మాట్లాడుతూ, ఈ ఏడాది డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రకటించారన్నారు. డిజైన్లు, ప్రణాళికలు సిద్ధం చేయాల్సిందిగా అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీలకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# రైతులకు రుణమాఫీ చేస్తానని రైతును రాజు చేస్తానని ఎన్నో మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం



**-రైతులకు ఎలాంటి షరతులు విధించకుండా అందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలి**
**-దుబ్బాక బస్టాండ్ లో రుణమాఫీ కానీ రైతులకు మద్దతుగా రాస్తారోకో ఆందోళన కార్యక్రమం**
**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుండవెల్లి ఎల్లారెడ్డి**
**-తిమ్మాపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు మాధవి**



దుబ్బాక:ఆగస్టు22,(తెలంగాణ కెరటం) రైతులకు రుణమాఫీ చేస్తానని రైతును రాజు చేస్తానని ఎన్నో మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా మొండి చేయి చూపించారని దుబ్బాక బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.సిద్దిపేట జిల్లా దుబ్బాక బస్టాండ్ లో రుణమాఫీ కానీ రైతులకు మద్దతుగా రాస్తారోకో ఆందోళన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుండవెల్లి ఎల్లారెడ్డి,తిమ్మాపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు మాధవి మాట్లాడుతూ, ఆగస్టు 15 వరకు 2 లక్షల వరకు ఉన్న రుణం రైతులకు మాఫీ చేస్తానని కాంగ్రెస్ ఎన్నికల మాటిచ్చి ఇప్పటివరకు మొదటి విడత రుణమాఫీ పూర్తి చేయలేదని వారు విమర్శించారు. రాష్ట్రంలో రైతులందరికీ రుణమాఫీ చేయాలంటే 45 వేల కోట్లు కావాలనే సీఎం రేవంత్ రెడ్డి అన్నాడని దాన్ని 36 వేలకు కుదించి క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్నారన్నారు. కానీ బడ్జెట్లో మాత్రం 26 వేల కోట్లు కేటాయించి ఇప్పుడు 18 వేల కోట్లతో కొంత మంది రైతులకే రుణమాఫీ చేసి అందరికీ చేసామని గొప్పలు చెప్పుకుంటున్నారు అన్నారు. మిగతా రైతులకు సాంకేతిక కారణాలు చూపుకుంటూ మాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం సీఎం చేస్తున్నారని వారు ఆరోపించారు. రుణమాఫీ పై మంత్రులకు ముఖ్యమంత్రికి సమన్వయం లేక ఎవరికి తోచింది వారు ప్రకటిస్తున్నారన్నారు. ఇప్పటికైనా రైతులకు ఎలాంటి షరతులు విధించకుండా అందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీసి సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాడుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రొట్టె రాజమౌళి,బండి రాజు,ఆస స్వామి,నారాయణ గౌడ్,వల్లె రామస్వామి,గన్నె భూమిరెడ్డి,సంజీవరెడ్డి,భూషణం, బాణాల శ్రీనివాస్,రాజిరెడ్డి,పర్స కృష్ణ, మలేషం, కౌన్సిలర్ బత్తుల స్వామి, దినేష్ రెడ్డి, ఎండి హైమద్, శ్రీనివాస్ గౌడ్, లింగం,లతోపాటు దుబ్బాక,మిరుదొడ్డి మండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన

**-ఎంపీ ఈటల రాజేందర్**
**-మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**

(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / ఆగష్టు 22 : మేడ్చల్ జిల్లా : ఘట్కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి తనయుడు పలుగుల ప్రణయ్ రెడ్డి- రమ్య రెడ్డితో గురువారం పెద్ద అంబర్పేట్ పరిధిలోని విఆర్ సి కన్వెన్షన్ లో అంగరంగ వైభవంగా వివాహం జరిగింది. ఈ వివాహ వేడుకకు హాజరైన మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్, మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, ఘట్కేసర్ మాజీ ఎంపీపీ లు ఏనుగు సుదర్శన్ రెడ్డి, బండారి శ్రీనివాస్ గౌడ్, ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు మందముల పరమేశ్వర్ రెడ్డి, బోడుప్పల్ బిఆర్ఎస్ నాయకులు మంద సంజీవరెడ్డి, ఘట్కేసర్, పోచారం మున్సిపల్ లు, పీర్జాదిగూడ, బోడుప్పల్ కార్పొరేషన్ల పలువురు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీ, ఆయా పార్టీల నాయకులు, ఇతర అధికారులు, తదితరులు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# దిగమర్రు వద్ద రూ.100 కోట్లతో వంతెన

రహదారి పనుల్లో భాగంగా నిడదవోలు పంట కాల్వ, రైల్వే పట్టాలపై ఈ వంతెన నిర్మించనున్నట్లు జాతీయ రహదారుల సంస్థ ఈఈ సంజీవరాయుడు చెప్పారు. దీనికి రూ.100 కోట్లపైనే ఖర్చు అవుతుందని ప్రాథమిక అంచనా వేసినట్లు ఆయ న గురువారం ఆంధ్రజ్యోతికి వివరించారు. పాలకొల్లు మండలం దిగమర్రు నుంచి పామర్రు వరకు 114 కిలోమీటర్ల నాలుగు వరుసల జాతీయ రహ దారి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఆకివీడు పామర్రు మధ్య పనులు మొదల య్యాయి. త్వరలో దిగమర్రు నుంచి ఆకివీడు వరకు 40 కిలోమీటర్ల మేర పనులు ప్రారంభించనున్నారు. బడ్జెట్‌లో దీనికి రూ.1200 కోట్లు కేటాయిం చారు. ప్రధానంగా పంట కాల్వ, దానికి కిలోమీటర్ దూరంలో నరసాపు రం%-%పాలకొల్లు రైల్వేలైన్ ఉంది. ఈ రెండింటిని కలుపుతూ ఒకటిన్నర కిలోమీటర్లు రైల్ ఓవర్ బ్రిడ్జి(ఆర్వోబీ) వెహికల్స్ అండర్ ప్రోసెస్ (వీయూపీ) తరహాలో భారీ వంతెనను నిర్మిస్తున్నారు. దిగమర్రు వద్ద నరసాపురం పాలకొల్లు రోడ్‌పై నుంచి వీయూపీ పద్ధతిలో, రైల్వేలైన్ వద్ద ఆర్వోబీ పద్ధతిలో ఈ వంతెన ఉంటుంది. దీనివల్ల పాలకొల్లు%-%నరసాపురం రహదారిపై వాహనాలు వంతెన కింద నుంచి వెళతాయి. నరసాపురం మండలం రాజుల్లంక వద్ద నిర్మించనున్న వశిష్ఠ వారధి నిర్మాణ టెండర్లు మళ్లీ వాయిదా పడ్డాయి. షెడ్యూల్ ప్రకారం మంగళవారం టెండర్లు తెరవాల్సి ఉంది. దీనిని వచ్చే నెల 12కి వాయిదా వేశారు. ఇప్పటి వరకు ఈ టెండర్లు 12సార్లు వాయిదాపడ్డాయి. రూ.500 కోట్లతో నిర్మించే ఈ వంతెనకు 2022 నవంబరులో అప్పటి సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. భూసేకరణలో కొందరు రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో టెండర్లు వాయిదా పడుతూ వస్తున్నాయి. తీరం వెంబడి నిర్మించిన 216 జాతీయ రహదారి నరసాపురం పట్టణం మీద కాకుండా బైపాస్ మీదుగా మళ్లించేందుకు ఎన్‌హెచ్ అ?ధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ప్రస్తుతం ఈ రహదారి జిల్లాలో చించినాడ నుంచి లోసరి వరకు 51 కిలోమీటర్ల మేర సాగుతుంది. 90 శాతం పనులు పూర్తయ్యాయి. ట్రాఫిక్‌ను విడిచిపెట్టారు. నరసాపురం మీదుగా రహదారి వెళుతుండటంతో దీనిని బైపాస్ రూపంలో మళ్లించాలని ఎన్‌హెచ్ అధికారులు యోచిస్తున్నారు.

# రుణమాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వం పొంతనలేని మాటలు మాట్లాడుతుంది.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 22: మెదక్ జిల్లా కేంద్రంలోని గురువారం నాడు హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి ,మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్ పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ ఆంజనేయులు,మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. అనంతరం ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రైతన్నలు కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ ప్రయోజనం పొందకపోవటంతో ఆందోళన చేస్తున్నారని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు లక్షల వరకు అందరికీ రుణమాఫీ అయ్యిందని చెబుతుంట మంత్రులు మాత్రం ఇంకా రుణమాఫీ పూర్తికాలేదని%ô% కార్యక్రమం కొనసాగుతుందని చెబుతున్నారన్నారు. ఎవరికీ తోచిన విధంగా వారు మాట్లాడుతూ రైతన్నలను ఆయోమయానికి, ఆవేదనకు గురి చేయటమేమిటనీ ప్రశ్నించారు. రైతు రుణమాఫీ జరగక ఆందోళన చేస్తున్న రైతులకు అండగా ఉండాల్సింది పోయి మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులను మరింత గందరగోళానికి గురి చేసిన విధంగా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరికి కారణంగా లక్షలాది మంది రైతన్నలు రోజు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి దాపురించిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకి రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీని వెంటనే చేయాలని ఈ మేరకు స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ 50 శాతం చేశారని, రుణమాఫీపై ముఖ్యమంత్రి ఒక మాట,మంత్రులు మరో మాట చెప్తున్నారని విమర్శించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసే వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హెచ్చరించారు.లక్షలాది మంది రైతన్నలకు అండగా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వం పైన ఒత్తిడి చేస్తాం,రైతన్నలకి ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ అందే వరకు భారత రాష్ట్ర సమితి తరఫున ప్రభుత్వం పైన పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ాంగ్రెస్ రైతులకిచ్చిన రూ 2 లక్షల రుణమాఫీ చేయాలి.కేసీఆర్ పాలన లో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాం. అమలు కానీ హామిలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.ప్రజలను భ్రమలో పెట్టి ఓట్లు వేయించుకుంది. రైతుల పట్ల రేవంత్ మొసలి కన్నీరు కారుస్తున్నారు,ఋణ మాఫీ కానీ రైతులు రోడ్లు ఎక్కుతున్నారు.రుణమాఫీ ఎగ్గొట్టే ఆలోచనలో కాంగ్రెస్ సర్కార్ ఉంది.కేసీఆర్ రూ 17 వేల కోట్లు ఇస్తే ఒక లక్ష రుణమాఫీ అయింది, కేసీఆర్ రైతుల పక్షపాతి.రైతుల రుణమాఫీ కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తాం. ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటిల అమలు కోసం బీఆర్ఎస్ ఉద్యమిస్తోంది. రైతు భీమా పథకానికి సంబంధించి ప్రభుత్వం ఇంత వరకు రెన్యూవల్ చేయలేదు.క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ తప్పిదాలను బీఆర్ఎస్ శ్రేణులు రైతులకు వివరించాలి అని అన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ. రైతులను రోడ్లపైకి తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పతనం మొదలైందని అన్నారు. ఎన్నికల ముందు తప్పుడు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలిచాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి మోసపోయామని ప్రజలు నేడు గుర్తిస్తున్నారని చెప్పారు. తప్పుడు లెక్కలతో రుణమాఫీ చేయకుండా మాయ చేస్తున్నారని ఆరోపించారు. రైతులు తీసుకున్న రుణాలు చేసిన మాఫీకి ప్రభుత్వం చెబుతున్న లెక్కలకు ఎలాంటి పొంతనలేదని మండిపడ్డారు . కెసిఆర్ గారిని నమ్మినన్నంత వరకు రాష్ట్రంలో రైతులకు ఏ కష్టం రాలేదు కాంగ్రెస్ మాటలతో ప్రజలు నిండా మునిగారన్నారు. రుణమాఫీ కానీ రైతుల ప్రక్షాళన నిలిచి తప్పకుండా రైతులందరికీ రుణమాఫీ అయ్యేవరకు రైతుల పక్షాన నిలుస్తాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, కో కన్వీనర్లు గడ్డమీద కృష్ణ గౌడ్,లింగ రెడ్డి,కండెల. సాయిలు,జుబేర్ అహ్మద్, మున్సిపల్ కౌన్సిలర్లు ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, విశ్వం,రాజు, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు మాయ మల్లేశం,చంద్రకళ,మెదక్ శంకరంపేట్, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, రాజు, విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఏడుపాయల దేవస్థానం చైర్మన్ బాల గౌడ్, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు గడిల శ్రీనివాస్ రెడ్డి, నర్సారెడ్డి, రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె. జితేందర్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ చంద్రం, నాయకులు చింతల నర్సింలు, ప్రభు రెడ్డి,సాంగ. శ్రీకాంత్, సాప. సాయిలు, ముకుందాం, పాపయ్య, రుక్మాచారి, అర్జున్, ఫాజిల్, సాయ గౌడ్, కృష్ణ గౌడ్, సాయిలు,కిరణ్ అర్జున్, చందు పాషా మాజీ సర్పంచులు, ఎంపిటిసీలు, మండల పార్టీ నాయకులు, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కాంగ్రెస్ పాలనలో కళ తప్పిన చేవెళ్ల

అంతకుముందు మండల కేంద్రంలో రైతులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ఎన్నికకు ముందు, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కారని విమర్శించారు. నాడు బీఆర్ఎస్ అధికారంలో ఉండగా సీఎం కేసీఆర్ పాలనలో చేవెళ్ల ప్రాంతం ప్రపంచం మొత్తంగా తెలిసేలా షాబాద్, చందనవెల్లి, హైతాబాద్, సీతారాంపూర్ ప్రాంతాల్లో పెద్ద పెద్ద పరిశ్రమలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక చేవెళ్ల కళ తప్పిందన్నారు. చేవెళ్లలో తయారైన రైలు డబ్బాలు నేడు వందేభారత్‌కు వెళుతున్నాయని చెప్పారు. చందనవెల్లిలో తయారైన కార్పెట్లు సిలాకాన్ దేశానికి ఎగుమతి అవుతున్నట్లు తెలిపారు. ఇందంతా కేసీఆర్ వల్లే సాధ్యమైందన్నారు. ఇప్పుడు రైతులు ఇబ్బందులు పడుతున్నారని, రియల్ ఎస్టేట్ ఆగమై పోతుందని చెప్పారు. ఈ విషయాన్ని షాబాద్ రైతు రవీందర్‌రెడ్డి తన దృష్టికి తీసుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. రుణమాఫీ చేస్తామని అనేక దేవుళ్ల మీద ఒట్లేసి, చేయకుండా సీఎం దైవ ద్రోహానికి పాల్పడ్డారని ఆరోపించారు. టీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలెయ్యను అడుగడునా నిలదీయాలని రైతులకు పిలుపునిచ్చారు. కాలె యాదయ్య ఏం సాధించేందుకు పార్టీ మారిండో అడగాలన్నారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ సూర్యచంద్రులు ఉన్నంత కాలం తెలంగాణలో కేసీఆర్ పేరు వినబడుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. చినుకులు పడితే చాలు రైతుల అకౌంట్లోకి టింగ్ టింగ్‌మంటూ రైతు రుణమాఫీ అకౌంట్లో జమ అయ్యేవని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్లపై ఒట్లేసి రైతులను, ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. రుణమాఫీ వంద శాతం కాని వారు వివరాలను గ్రామాల వారిగా సేకరించి జాబితా తయారు చేసి చేవెళ్లలోని ఇంద్రారెడ్డి విగ్రహం వద్ద ఉంచి సీఎం ఇటుగా వెళ్లే సమయంలో రేవంత్‌రెడ్డికి అందజేస్తామన్నారు. మాజీ హోంమంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దొంగల పార్టీ విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధపు మాటలు మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, యువ నాయకుడు కార్తీక్‌రెడ్డి, కౌషిక్‌రెడ్డి, విద్య, మౌలిక వసతుల కమిషన్ మాజీ చైర్మన్ నాగేందర్‌గౌడ్, చేవెళ్ల మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, షాబాద్ మాజీ జడ్పీటీసీ అవినాషరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు స్వప్న, చిలకమర్రి నర్సింహ, కొంపల్లి అనంతరెడ్డి, దేశమొల్ల ఆంజనేయులు, నారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, నర్సింగ్‌రావు, నాయకులు యాదగిరి, రామాగౌడ్, తదితరులు పాల్గొన్నారు. కేటీఆర్ సమక్షంలో అల్లాడ మాజీ ఎంపీటీసీ సత్యనారాయణచారి, ఆలూరు మాజీ ఉప సర్పంచ్ కసిరె వెంకటేష్, యూత్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# 156 మందులను నిషేధించిన భారత ప్రభుత్వం



భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 156 ఎఫ్‌డీసీలను (ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ డ్రగ్స్) తక్షణమే నిషేధించింది. ఈ మేరకు ఆరోగ్య మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మందుల ఉత్పత్తి, నిల్వ, విక్రయాలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. వీటిలో యాంటీబయోటిక్స్, నొప్పి నివారణలు, మల్టీవిటమిన్ల టాబ్లెట్లు ఉన్నాయి. ఈ మందులు ఆరోగ్యానికి ప్రమాదకరమని గుర్తించిన ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# తెలంగాణ స్పోర్ట్స్ కొత్త లోగో ఆవిష్కరణ..

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (శాట్) కొత్త లోగోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. 'స్పోర్ట్స్ ఫర్ లైఫ్' అనే నినాదంతో రూపుదిద్దుకున్న శాట్ కొత్త లోగో, డిజైన్ స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని సీఎం అభినందించారు. కాగా, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ లోగో ఆవిష్కరణలో ముఖ్యమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, ప్రభుత్వ సలహాదారు జితేందర్‌రెడ్డి, శాట్ ఎండీ సోనిబాలాదేవి తదితరులు పాల్గొన్నారు.

# తెల్ల రేషన్ కార్డుదారులకు తీపి కబురు.. ఇక నుంచి సన్నబియ్యం పంపిణీ..

హైదరాబాద్ : తెల్ల రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వచ్చే జనవరి నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించనున్నట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. గురువారం మధ్యాహ్నం సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి విజిలెన్స్ సమావేశం జరిగింది. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పౌరసరఫరాల శాఖా కార్యదర్శి డీఎస్ చవాన్‌లతో పాటు వైద్యారోగ్య, ఉన్నత విద్య, బీసీ సంక్షేమ, ఎస్సీ సంక్షేమ, గిరిజన సంక్షేమ, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితర మొత్తం ఎనిమిది శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పీడీఎస్ బియ్యం దారి తప్పితే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. పీడీఎస్ బియ్యం పట్టుబడితే తక్షణమే డీలర్ షిప్ రద్దు ఉంటుందన్నారు. అదే సమయంలో రేషన్ షాప్ డీలర్ల ఆదాయం పెంపు దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రయత్నం చేస్తామన్నారు. అంతేగాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న1629 చౌక ధరల దుకాణాల డీలర్ల భర్తీకి వెంటనే ఉపక్రమించాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలతో పాటు అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనాలలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆయన సూచించారు. తరచూ తనిఖీలు నిర్వహిస్తుంటే మార్పు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా లబ్ధిదారులకు వంటగ్యాస్‌కు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీపై లబ్ధిదారులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సబ్సిడీ మొత్తం లబ్ధిదారుల ఖాతాలో జమ అయ్యే విషయాన్ని వారికి ప్రస్ఫుటంగా చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# సుప్రీం కోర్టు విజ్ఞప్తితో ఏయిమ్స్ వైద్యుల సమ్మె విరమణ 11రోజుల సమ్మెకు తెర

హైదరాబాద్ : కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్‌పై దారుణ హత్యాచారానికి నిరసనగా ఎయిమ్స్ వైద్యులు చేపట్టిన 11రోజుల సమ్మెను గురువారం విరమించారు. సుప్రీంకోర్టు విజ్ఞప్తితో సమ్మెను విరమించుకున్నారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా, ప్రజాసేవా స్ఫూర్తితో డాక్టర్ల సమ్మెను విరమించినట్లు ఎయిమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (ఆర్డీఏ) పేర్కొంది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనను విడుదల చేసింది. కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్‌పై దారుణ హత్యాచారానికి నిరసనగా ఎయిమ్స్ వైద్యులు సమ్మెబాట పట్టగా, ఈ కేసుపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో డాక్టర్లు సమ్మె విరమించి విధుల్లో చేరాలని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) డీవై చంద్రచూడ్ గురువారం అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో 11 రోజుల సమ్మెను విరమిస్తున్నట్లు ఎయిమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (ఆర్‌డీఏ) తెలిపింది. కోర్టు చర్యను అభినందిస్తున్నామని, కోర్టు ఆదేశాలకు కట్టుబడి ఉండాలని నిర్ణయించినట్లు పేర్కొంది. పేషెంట్ కేర్ తమ మొదటి ప్రాధాన్యత అని వెల్లడించింది. కాగా, ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ సంఘటన, దేశవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ సిబ్బంది భద్రతకు సంబంధించిన విస్తృత సమస్యను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టుకు ఎయిమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ధన్యవాదాలు తెలిపింది. సుప్రీంకోర్టు అప్పీల్ మేరకు దేశ ప్రయోజనాల దృష్ట్యా, ప్రజాసేవా స్ఫూర్తితో 11 రోజుల సమ్మెను విరమించుకోవాలని నిర్ణయించినట్లు ప్రకటనలో పేర్కొంది

# అందుబాటులో ఉచిత ఇసుక



పాడేరు: జిల్లాలో ఉన్న రెండు ఇసుక రీచ్ లలో 1 లక్ష 65 వేల 557 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఉచిత ఇసుక సరఫరాపై గురువారం కలెక్టరేట్లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టన్ను ఇసుక లోడింగుకు మాత్రమే రూ.300 లు చెల్లించవలసి ఉంటుందని చెప్పారు. అదనంగా వసూళ్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎటపాక మండలం గుండాల గ్రామంలో రెండు రీచ్లు ఉన్నాయని చెప్పారు. ఇసుక రీచ్ వద్ద ఇసుక బుకింగ్ చేసుకోవడానికి అనుమతించబడదని చెప్పారు. ఇసుక వినియోగదారులు డిజిటల్ విధానంలో చెల్లింపులు చేయాలన్నారు. నగదు లావా దేవీలు నిర్వంచడం జరగదని పేర్కొన్నారు. అదనంగా వసూళ్లకు పాల్పడితే రాష్ట్ర స్థాయిలో 18005994599, జిల్లా స్థాయిలో 18004256061 టోల్ ఫ్రీ సంబరుకు ఫోన్ చేయాలని సూచించారు. ఈ ఫిర్యాదులు పరిష్కరించడానికి జాయింట్ కలెక్టర్ను ప్రత్యేకాధికారిగా నియమించడం జరిగిందన్నారు. ఫిర్యాదులను 24 గంటల్లో పరిష్కరిస్తామన్నారు. ఇసుక రవాణా వాహనాలను జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి కార్యలయంలో నమోదు చేసుకుని యూనిక్ ఐడి నెంబరు పొందాలని చెప్పారు. బుకింగ్ ఇన్వాయిస్‌లో ఇసుక డెలీవరీ సమయం, తేదీ వంటి వివరాలు ఉంటాయని తెలిపారు.కొత్త ఇసుక సరఫరా విధానం వచ్చేనెల 11 వ తేదీ నుండి అమలు లోకి వస్తుందన్నారు. ఈనెల 23 న సమావేశం నిర్వహించి రవాణా చార్జీలను నిర్ణయిస్తామన్నారు.జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ, ఇసుక పాయింట్ల వద్ద పోలీసు తనిఖీలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. చలానా లేకుండా ఇసుక రీవ్లకు వెళ్ల కూడదన్నారు. ఇసుక సరఫరా కు అక్రమాలకు పాల్పడి చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక అవసరాల మేరకు నాణ్యమై ఇసుకను సరఫరా చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. ప్రైవేటు అవసరాలకు స్థానికంగా ఇసుకను సేకరిస్తున్నారని చెప్పారు. ఇసుక ధరలపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని అన్నారు

# వంటగదిలో స్క్రబ్ వాడుతున్నారా..?



జెర్మ్స్, వైరస్‌లు లేదా బ్యాక్టీరియాను వదిలించుకోవడానికి మనందరం వంటగదిని క్రమం తప్పకుండా శుభ్రం చేస్తాము. వంటగదిని శుభ్రం చేయడంలో స్పాంజ్ లేదా స్క్రబ్ పెద్ద పాత్ర పోషిస్తాయి. చాలా మంది మసాలా స్లాబ్‌లు, కంటైనర్లు, గ్యాస్ స్టవ్‌లు లేదా రోజువారీ పాత్రలను శుభ్రం చేయడానికి స్క్రబ్‌లను ఉపయోగిస్తారు. అయితే పాత్రలను ఎక్కువసేపు శుభ్రం చేయడానికి స్క్రబ్‌ని ఉపయోగించడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని మీకు తెలుసా? వాస్తవానికి 2017 సంవత్సరంలో జర్మనీలోని ఫుర్ట్‌వాంగెన్ విశ్వవిద్యాలయంలో దీనికి సంబంధించి ఒక అధ్యయనం నిర్వహించారు. ఈ అధ్యయనం ప్రకారం.. మన వంటగది స్క్రబ్‌లు, స్పాంజ్‌లలో టాయిలెట్ సీట్ల కంటే ఎక్కువ బ్యాక్టీరియా ఉంటుందని పేర్కొంది. ఇది తీవ్రమైన వ్యాధులకు కారణమవుతుందట. కాబట్టి ఈ రోజు మనం కిచెన్ స్క్రబ్స్ లేదా స్పాంజ్‌ల వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయనే దాని గురించి మాట్లాడుకుందాం? చాలా ఇళ్లలో స్పాంజ్ లేదా స్క్రబ్ ప్రతిరోజూ కనీసం 2 నుండి 3 సార్లు ఉపయోగిస్తారు. దీని కారణంగా అది తడిగా ఉంటుంది. ఎండబెట్టడానికి తగినంత సమయం ఉండదు. తేమ కారణంగా హానికరమైన బ్యాక్టీరియా దానిలో పెరగడం ప్రారంభమవుతుంది. ఇది కాకుండా స్పాంజ్ లేదా స్క్రబ్ లోపలి భాగాలలో ఆహారం చిన్న రేణువులు ఎక్కువసేపు ఉండిపోయినప్పుడు బ్యాక్టీరియా ప్రమాదం పెరుగుతుంది. పాత్రలు, సింక్ లేదా గ్యాస్ స్టవ్ శుభ్రం చేస్తున్నప్పుడు స్పాంజ్ లోపలి భాగంలో ఇరుక్కున్న చిన్న కణాలు చాలాసార్లు నీటితో కడిగిన తర్వాత కూడా బయటకు రావు. ఈ కణాలు ఎక్కువసేపు అతుక్కుపోయినప్పుడు వాటిలో సాల్మొనెల్లా, ఇ.కోలి, స్టెఫిలోకాకస్ వంటి బ్యాక్టీరియా పెరగడం ప్రారంభమవుతుంది. చాలా మంది కిచెన్ స్క్రబ్స్ లేదా స్పాంజ్‌లు పూర్తిగా అరిగిపోయి పాడైపోయే వరకు వాడుతూనే ఉంటారు. మీరు తరచుగా స్పాంజి లేదా స్క్రబ్‌ని ఉపయోగిస్తుంటే దానిని కూడా సరిగ్గా శుభ్రం చేయాలి.

# అల్పాహారంలో ఓట్స్ తీసుకుంటున్నారా?

చాలా మంది అల్పాహారంగా ఓట్స్ తీసుకుంటారు. బాడీబిల్డింగ్ చేసే వ్యక్తుల ఆహారంలో ఇది ముఖ్యమైన భాగం. ఎందుకంటే ఇందులో డైటరీ ఫైబర్, ప్రొటీన్, కాల్షియంతోపాటు అనేక ఇతర ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇది బరువు నిర్వహణలో సహాయపడుతుంది. సాధారణంగా వోట్స్ వినియోగం పూర్తిగా ఆరోగ్యకరమైనదిగా పరిగణించబడుతుంది. ఆరోగ్యానికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది. కానీ ఇతర ఆహారాల మాదిరిగా ఓట్స్ తినడం ప్రతి ఒక్కరికీ ఆరోగ్యకరమైనదని చెప్పలేం. కొందరిలో ఓట్స్ ఎక్కువగా తీసుకోవడం వల్ల అనేక దుష్ప్రభావాలు కలుగుతాయి. అందువల్ల ఓట్స్‌ను క్రమం తప్పకుండా తీసుకుంటే దానిని తీసుకునే ముందు ఆలోచించాలి. ఒక వ్యక్తి ఎక్కువగా ఓట్స్ తీసుకుంటే అది కిడ్నీ సంబంధిత సమస్యలను



కలిగిస్తుంది. ఎందుకంటే ఇందులో ఉండే అధిక ఫాస్పరస్ మూత్రపిండాల పనితీరును ప్రభావితం చేస్తుంది. ఒక వ్యక్తికి ఇప్పటికే ఏదైనా కిడ్నీ సంబంధిత సమస్య ఉంటే అతను నిపుణుల సలహా మేరకు మాత్రమే ఓట్స్ తినాలి. ఇతర ధాన్యాలతో పోలిస్తే ప్రజలు వోట్స్‌కు అలెర్జీకి గురయ్యే అవకాశం చాలా ఎక్కువ. ఓట్స్ తీసుకోవడం వల్ల కొంతమందిలో చర్మంపై దద్దుర్లు, దద్దుర్లు, దురదలు వంటి చర్మ సంబంధిత సమస్యలు రావచ్చు. వోట్స్ గ్లూటెన్ ఫ్రీ అయినప్పటికీ వాటిని తీసుకోవడం వల్ల కొంతమందిలో జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. అదనంగా ఓట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కొన్నిసార్లు కొంతమందిలో ఉబ్బరం, ఇతర జీర్ణ సమస్యలను ప్రేరేపిస్తుంది. వోట్స్ సంక్లిష్ట కార్బోహైడ్రేట్ల వర్గంలోకి వచ్చినప్పటికీ ఇవి నెమ్మదిగా జీర్ణమవుతాయి. కానీ దీన్ని అధికంగా తీసుకోవడం వల్ల కొంతమందిలో రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. డయాబెటిక్ రోగులకు ఇది మంచి ఎంపికగా పరిగణించబడుతుంది.

# బ్లాక్ కాఫీ తాగుతున్నారా..?

టీ, కాఫీలను ఇష్టపడని వారు ఉండరు. భారతదేశంలో చాలా మంది టీ, కాఫీలను ఇష్టపడతారు. ఇది మన జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మారింది. ఆఫీస్‌లో పని చేస్తున్నప్పుడు నిద్రను తప్పించుకోవాలన్నా.. స్నేహితులతో హాయిగా గడపాలన్నా.. ఇప్పటికీ చాలా మంది టీ, కాఫీలు తాగేందుకు ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా ఉదయం నిద్ర లేవగానే అందరూ నీరసం పోగొట్టుకోవడానికి టీ లేదా కాఫీ తాగడానికి ఇష్టపడతారు. కొందరు వ్యక్తులు నేరుగా నిద్రలేచి ఆరోగ్యకరమైన పానీయం తీసుకుంటారు లేదా వేడి నీటితో రోజును ప్రారంభిస్తారు. ఇదే సమయంలో కొంతమంది తమ ఆరోగ్యం గురించి చాలా స్పృహతో ఉంటారు. ఇటువంటి పరిస్థితులలో కొందరు తరచుగా బ్లాక్ టీ లేదా కాఫీని త్రాగడానికి ఇష్టపడతారు. బ్లాక్ కాఫీ ఆరోగ్యకరమైన ఎంపిక. బ్లాక్ కాఫీ అనేది సాధారణ కాఫీ. ఇందులో క్రీమ్, పాలు, స్వీటెనర్ ఉపయోగించబడదు. బ్లాక్ కాఫీలో ఉండే కెఫిన్ మీ జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దాని అద్భుతమైన ప్రయోజనాలను ఇప్పుడు తెలుసుకుందాం. వ్యాయామం చేసే ముందు బ్లాక్ కాఫీ తీసుకోవడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది మీ స్టామినాను పెంచడంలో సహాయపడుతుంది. క్రీడాకారులు బ్లాక్ కాఫీని ప్రీ-వర్కౌట్ డ్రింక్‌గా తీసుకుంటారు. కాఫీలో ఉండే కెఫిన్ అడ్రినలిన్ స్థాయిని పెంచుతుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే బ్లాక్ కాఫీ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది దాదాపు సున్నా కేలరీలను కలిగి ఉంటుంది. ఇది కేలరీలను బర్న్ చేయడంలో సహాయపడుతుంది.



అదనంగా కెఫీన్ మీ జీవక్రియను పెంచుతుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

బ్లాక్ కాఫీ తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ రిస్క్ తగ్గుతుంది. మీరు రోజుకు ఒకటి కంటే ఎక్కువ కప్పుల కాఫీని తీసుకుంటే ఇది శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ఇది డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. డిప్రెషన్, స్ట్రెస్, నీరసం వంటి సమస్యలకు బ్లాక్ కాఫీ తాగడం మంచి మందు. ఇది మన మెదడును చురుకుగా ఉంచుతుంది. అంతేకాకుండా ఇందులో ఉండే కెఫిన్ మన మెదడు, నాడీ వ్యవస్థను చురుకుగా ఉంచడానికి పనిచేస్తుంది.

# ఉప్పు ఎక్కువ ఉందని చెప్పే సంకేతాలు




శరీరంలో ఉప్పు ఎక్కువగా ఉండటం వల్ల మీ ఆరోగ్యానికి హానికరం. ఎక్కువ ఉప్పు తీసుకోవడం వల్ల రక్తపోటు, వాపు, బలహీనత వంటి అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ఈ లక్షణాలను విస్మరించవద్దు. అవి తీవ్రమైన వ్యాధుల సంకేతాలు కావచ్చు. అందువల్ల లక్షణాలను అర్థం చేసుకోవడం, వాటిని ఎలా నివారించాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం. శరీరంలో ఉప్పు అధికంగా ఉన్నప్పుడు ఈ సంకేతాలు కనిపిస్తాయి. మీ శరీరంలో ఉప్పు పరిమాణం విపరీతంగా పెరిగితే అది రక్తపోటుపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. రక్తపోటు గుండె జబ్బులకు కారణమవుతుంది. వేగవంతమైన హృదయ స్పందన, తలనొప్పి, తల తిరగడం మొదలైన సమస్యలు ఇందులో ఉన్నాయి. ఈ లక్షణాలు కనిపిస్తే అది మీ శరీరంలో ఉప్పు పెరిగినట్లు సంకేతం కావచ్చు. ఉప్పు ఎక్కువగా తీసుకుంటే శరీరంలో నీరు చేరి చేతులు, కాళ్లు, ముఖంలో వాపు రావచ్చు. ఇది తరచుగా ఉదయం జరుగుతుంది. మీరు మేల్కొన్నప్పుడు మీ ముఖం వాపు లేదా ఉబ్బినట్లు కనిపించినప్పుడు సోడియం మొత్తం పెరిగినట్లు అర్థం. ఉప్పు ఎక్కువగా తింటే పదే పదే దాహం వేస్తుంది.

ఉప్పును బయటకు పంపే విధానం ఇదే. శరీరంలో ఉప్పు సమతుల్యత ఉండేలా శరీరం ఇలా చేస్తుంది. ఇటువంటి పరిస్థితిలో మీరు తగినంత నీరు త్రాగాలి. ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో అలసట – బలహీనత ఏర్పడుతుంది. ఎందుకంటే ఇది శరీర సమతుల్యతను దెబ్బతీస్తుంది. దీన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. సోడియం మన శరీరంలోని కండరాలు, ఎముకలను బలహీనపరుస్తుంది. అందువల్ల మానవ శరీరం బలహీనంగా అనిపిస్తుంది.

# రోజూ పెరుగు తింటున్నారా..?

బరువు తగ్గాలనుకునేవారు పెరుగును క్రమం తప్పకుండా తీసుకోవాలంటున్నారు పోషకాహార నిపుణులు. దీంట్లో శరీర బరువును నియంత్రణలో ఉంచడానికి సరిపడే మోతాదులో కాల్షియం ఉండటమే కాకుండా ఒబెసిటీ రాకుండా రక్షిస్తుంది..కాల్షియం కార్టిసాల్ ఏర్పడడాన్ని అడ్డుకుని బరువు పెరగకుండా చేస్తుంది. పెరుగులో ఉండే కాల్షియం, పాస్పరస్‌లు ఎముకల బలానికి ఉపయోగపడతాయి. పళ్లు, ఎముకల బలంగా ఉండేందుకు కచ్చితంగా అవసరమైన కాల్షియం పెరుగు నుంచి దొరుకుతుంది.



రెగ్యులర్?గా పెరుగును తీసుకోవడం వల్ల ఎముకల లంగా తయారై ఆర్థరైటిస్, ఆస్టియోపోరోసిస్ రాకుండా కాపాడతాయి. మలబద్దకం, డయేరియా, ఉబ్బరం లాంటివి లేకుండా చేసేందుకు పెరుగు కీలకం. జీర్ణక్రియ వేగవంతం చేసి ఆహారంలోని పోషకాలను శరీరానికి వేగవంతంగా అందేలా చేస్తుంది పెరుగు. చర్మ సంరక్షణలో కూడా పెరుగు బాగా ఉపయోగపడుతుంది. చర్మానికి పోషకాలను అందించి కాంతి వంతంగా, ఆరోగ్యవంతంగా మారుస్తుంది. ఇందులో ఉండే విటమిన్ ఈ, జింక్ చర్మాన్ని సహజంగానే కాపాడుతాయి. దీంతోపాటుగా జుట్టు ఆరోగ్యానికి కూడా పెరుగు మంచిది. పెరుగులో ఉండే లాక్టిక్ యాసిడ్ జుట్టు కుదుళ్లకు న్యూట్రియంట్లు, మినరల్స్ అందించి డాండ్రఫ్‌ను అరికడుతుంది. పెరుగు హెయిర్ కండీషనర్?గా కూడా ఉపయోగపడుతుంది. హెన్నాతో కలిపి తలకు పెట్టుకోవడం వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. రోజూ పెరుగు తినటం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. ధమనులను శుభ్రం చేసి రక్త సరఫరా సాఫీగా అయ్యేందుకు సహకరిస్తుంది. గుండె జబ్బులు రాకుండా అడ్డుకుంటుంది. శరీరానికి సరిపడా శక్తి, సామర్థ్యాన్ని పెంచి మెటబాలిజాన్ని మెరుగు చేస్తుంది. ఫలితంగా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

# శవాసనంతో ఎన్ని లాభాలో..?



యోగాసనాల్లో శవాసనం చేయడం చాలా సులభం. ఇది చాలా మందికి ఇష్టమైన ఆసనం కూడా. ఎందుకంటే ఈ ఆసనం వేయడానికి శరీరాన్ని వంచాల్సిన అవసరం లేదు. దీనికి శవంలా పడుకుంటే చాలు. శవాసనం చేస్తున్నప్పుడు పడుకుని మొత్తం శరీరాన్ని రిలాక్స్ చేయాలి. మీరు మీ కళ్ళు మూసుకుని ఈ ఆసనం వేసేటప్పుడు మనస్సు శరీరంలోని ప్రతి భాగాన్ని విశ్రాంతి తీసుకోనివ్వాలి. దీంతో రక్తపోటు తగ్గుతుంది. ఉద్రిక్తత స్థాయి కూడా తక్కువ అవుతుంది. శవాసనాన్ని శాంతి ఆసనం, అమృతాసనం అని కూడా పిలుస్తారు. శతాబ్దాలుగా మెదడులోని శక్తిని ఉత్తేజితం చేసేందుకు ఎంతో మంది యోగా గురువులు చెబుతున్న చేస్తున్న ఆసనమిది. ప్రధానంగా ఇది మెదడుపై ఒత్తిడిని తొలగించి ప్రశాతంతనిస్తుంది. మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. శవాసనం చేయడం వల్ల నిద్రలేమికి సహాయపడుతుంది. మీరు రాత్రిపూట ప్రశాంతమైన నిద్ర పొందాలంటే, ఈ యోగాభ్యాసం చేయడం అలవాటు చేసుకోవాలంటున్నారు నిపుణులు. శవాసనంలో శరీరంలో కదలికలను నియంత్రిస్తూ శవం మాదిరిగా నిశ్చలంగా ఉంచడమే లక్ష్యంగా పెట్టుకోవాలి. ఇలా చేస్తేనే శ్వాస మీదనే ధ్యాస ఉంచడం సాధ్యమవుతుంది. అలా శారీరకంగా, మానసికంగా విశ్రాంతి దొరుకుతుంది. శరీరం ఈ స్థితిలో ఉన్నప్పుడు కార్టిసాల్ స్థాయిలు తగ్గుతాయి. హృదయ స్పందన, రక్తపోటు తగ్గుతాయి. అలా మైండ్‌ను రీసెట్ చేయడానికి సహకరిస్తుంది. వ్యాయామం, వాకింగ్, యోగా అనంతరం శవాసనం ద్వారా శరీరానికి విశ్రాంతితో పాటు.. శవాసనాలో ధ్యానం చేయడం వల్ల వ్యాయామం తర్వాత శరీర అవయవాలు సక్రమంగా పనిచేస్తాయి. ఇలా చేయడం వల్ల రక్తపోటు తగ్గుతుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఊపిరితిత్తుల ఆరోగ్యం కూడా బాగుంటుంది.

# పసుపుతో అధిక బరువుకు చెక్!

ఊబకాయం.. నేటి యువత ఎదుర్కొంటున్న ఓ భయంకరమైన సమస్య. ఊబకాయం వల్ల అధిక రక్తపోటు, మధుమేహం, గుండె జబ్బులు వంటి అనేక సమస్యలు దాడి చేస్తాయి. కాబట్టి బరువును అదుపులో ఉంచుకోకపోతే సమస్యలు తప్పవు. బరువు తగ్గడానికి చాలా మార్గాలు ఉన్నాయి. సమయానికి ఆహారం తినడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటివి మీరు ఇప్పటికే పాటిస్తూ ఉండవచ్చు. కానీ ఆహారంలో పసుపు వినియోగించడం వల్ల బరువు తగ్గుతారని మీకు తెలుసా? పసుపు బరువు తగ్గడంలో సహాయపడుతుందని చాలామందికి తెలియకపోవచ్చు. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురించబడిన ఒక నివేదిక ప్రకారం.. పసుపు బరువు తగ్గడంలో సహాయపడుతుంది. పసుపులో కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్, పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్, మెటబాలిక్ సింద్రోమ్ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. పసుపులో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు అధికంగా ఉంటాయి. ఇది శరీరంలో మంటను తగ్గించడానికి, ఊబకాయం వంటి దీర్ఘకాలిక సమస్యల నుంచి ఉపశమనం పొందేందుకు సహాయపడుతుంది. కొన్నిసార్లు హార్మోన్ల అసమతుల్యత వల్ల కూడా బరువు పెరగడానికి కారణమవుతుంది. ఇలాంటి సందర్భాలలో కూడా పసుపు గొప్పగా పనిచేస్తుంది. PCOS ఉన్న వారిలో వేగంగా బరువు పెరగడం, కొవ్వును తొలగించడంలో ఇబ్బందులు



తలెత్తుతాయి. కానీ పసుపు తినడం వల్ల ఈ సమస్యలకు చెక్ పెట్టొచ్చు. మెటబాలిజం సరిగా లేకుంటే, బరువు తగ్గడం కష్టమే.

కానీ ఆహారంలో పసుపు తింటే, మెటబాలిక్ సింద్రోమ్‌తో పోరాడుతుంది. బరువును వేగంగా తగ్గిస్తుంది. ఏ వంటలలోనైనా పసుపు పొడిని జోడించవచ్చు. అలాగే ఉదయం ఖాళీ కడుపుతో పచ్చి పసుపు తినవచ్చు. అల్లం, పసుపు రసం తీసి నిమ్మరసంలో కలిపి తాగవచ్చు.




Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net